## నిరుద్యోగులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



8వ పేజీలో...


# కరీంనగర్ వార్త



శనివారం 8, అక్టోబర్ 2022 | 16 పేజీలు




# నిషేధిత మందులతో తస్మాత్ జాగ్రత్త

- వైద్యుల సూచన మేరకే వినియోగం
- సమస్యలు తలెత్తకుండా అప్రమత్తం
- హెచ్చరిస్తున్న వైద్య నిపుణులు
- అమ్మో దగ్గు మందుపై జర భద్రం

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** సాధారణంగా చాలా మంది తల్లిదండ్రులు చిన్న పిల్లలకు వ్యాధి సంక్రమించినప్పుడు పరిగెత్తుకుంటూ వైద్యులను ఆశ్రయిస్తుంటారు. నిత్యం బిజీ సందర్భాల్లో వైద్యుల వద్దకు వెళ్లినప్పుడు అక్కడ ఉన్న పరిస్థితులను బట్టి వైద్యులను సంప్రదించడానికి సమయం దొరకక వేచిచూడాల్సిన పరిస్థితులు చవిచూస్తున్నారు. చిన్నపాటి జబ్బు సోకిన వెంటనే ఆదుర్తగా కొన్ని సందర్భాల్లో సమీపంలోని మెడికల్ దుకాణాలను ఆశ్రయించి ఉపశమనం కోసం మందులను కొనుగోలు చేస్తుంటారు. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో సైతం వైద్యం లభించక తెలిసి, తెలియని సందర్భాల్లో గ్రామీణ వైద్యుడే దిక్కు అన్న చందంగా ప్రజలు వారిని ఆశ్రయిస్తుంటారు. వాస్తవంగా వ్యాధి సోకిన వెంటనే వైద్యుడిని సంప్రదించి మందుల చీటి రాసిన తరువాతనే మెడికల్ దుకాణాలలో మందులను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. వైద్యుల సూచన మేరకే వాడాల్సిన మందులు పిల్లలకు వాడుతున్న సందర్భాల్లో జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది.



## దసరా మద్యం కిక్కు రూ.4 కోట్ల 60 లక్షలు



**సిరిసిల్ల, ప్రభాతవార్త :** సంతోషానికి , దు:ఖానికి పండుగలకి, పబ్బాలకి, బర్త్‌డేలకి, చావులకు తెలంగాణలో మద్యం లేనిదే పండగ ఉన్నట్లు ఉండదు. ఆరోగ్యం పాడవుతుందని తెలిసిన, జేబులకు చిల్లు పడుతున్న మందుబాబులు పట్టించుకోవడం లేదు... దసరా పండుగ పేరుతో పీకలదాకా మద్యం తాగేశారు. రాత్రంతా విందు, వినోదాల్లో మునిగి తేలారు. ఏకంగా రూ.29 కోట్ల 9 లక్షల విలువైన బీర్లు, విస్కీలు తాగి పండుగకు చిందులేశారు.

## పోడు వ్యవసాయ భూములపై పారదర్శక సర్వే నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో పోడు వ్యవసాయ భూముల సర్వే పారదర్శకంగా, వివాదాలకు తావివ్వకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ సంబంధించిన అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ, జిల్లా అటవీ శాఖ అధికారి శివయ్య, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి నీలిమతో కలిసి పోడు భూములకు సంబంధించిన సర్వేపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 10 మండలాల్లోని సంబంధిత గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి స్వీకరించిన 4715 పోడు భూముల దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సర్వే చేపట్టాలని కలెక్టర్ సూచించారు.

## ఆస్తి కోసం రామకృష్ణ కాలనీలో మహిళ దారుణ హత్య

- తల్లి, కూతురు పై కత్తులతో దాడి
- సులోచనను పొడిచి దారుణంగా చంపిన దుండగులు
- ఉలిక్కిపడ్డ రామకృష్ణ కాలనీ గ్రామస్తులు



**తిమ్మాపూర్,ప్రభాతవార్త :** మండలంలోని రామకృష్ణ కాలనీలో గురువారం అర్థరాత్రి దాటిన తర్వాత దారుణం జరిగింది. రెండు గంటలకు ఓ ఇంట్లోకి చొరబడి తల్లి, కూతురుపై గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో దాడిచేశారు. ఈ ఘటనలో కూతురు మృతిచెందగా, తల్లి తీవ్రంగా గాయపడింది. ఎల్ఎండీ ఎస్సై శీలం ప్రమోద్ రెడ్డి, కథనం ప్రకారం గ్రామానికి చెందిన గుజ్జుల సులోచన (45) 20ఏళ్ల క్రితం భర్త చనిపోవడంతో తన తల్లి కొమ్మెర రాధవ్వ(75)తో కలిసి గ్రామంలో ఉంటుంది.



## మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విధులు నిర్వహించాలి

- పోలీస్ అధికారులకు, స్టేషన్ రైటర్లకు సిసిటిఎన్ఎస్
- నూతన వెర్షన్ 2.0 గురించి శిక్షణ - జగిత్యాల జిల్లా ఎస్పీ సింధూ శర్మ

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా అధికారులు సిబ్బంది విధులు నిర్వహించాలని జగిత్యాల జిల్లా ఎస్పీ సింధూ శర్మ అన్నారు. శుక్రవారం స్థానిక ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్లో పోలీస్ శాఖ నూతనంగా ఆవిష్కరించిన సిసిటిఎన్ఎస్ నూతన వెర్షన్ 2.0కు సంబంధించి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# నిషేధిత మందులతో తస్మాత్ జాగ్రత్త

మొదటి పేజీ తరువాయి

వైద్య నిపుణులు హెచ్చరిసున్న నివేదికలను బట్టి చూస్తే దగ్గు మందు విషయంలో పిల్లల పట్ల ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలి. నిషేదత మందులు తస్మాత్ జాగ్రత్త అంటూ వైద్య నిపుణులు తెలుపుతున్నారు. 1980లో నిషేదించిన మందులను పరిశీలిస్తే పిల్లలకు జలుబు, దగ్గులకు సంబంధించిన సిరఫ్‌ల విషయాల్లో జాగ్రత్తలు పాటించాల్సి ఉంది. చిన్న పిల్లలకు దగ్గు, జలుబు వచ్చినప్పుడు వైద్యుడిని సంప్రదిస్తారు. డాక్టర్‌లు రాసిన ప్రిస్కిప్షన్‌ను భద్రంగా పెట్టుకుంటారు. ఆరు నెలలు తరువాత లేక కొన్ని రోజుల తరువాత పిల్లలకు జలుబు, దగ్గు వంటి అనారోగ్య సమస్యలు తలెత్తిన సందర్భాల్లో గుర్తుకు వస్తాయి. గతంలో వైద్యులు రాసిన ప్రిస్కిప్షన్ ఆధారంగా సిరఫ్‌లను వాడటం చాలా మంది తల్లిదండ్రులు పాటిస్తుంటారు. ఈ విషయాల్లో మరి కొందరు ఏకంగా సొంత నిర్ణయాలు తీసుకునే సందర్భాల్లో మెడికల్ దుకాణాల వారి సూచన మేరకు పిల్లలకు వాడుతున్న సిరఫ్‌లు చాలా ప్రమాదకరం అని తెలుసుకోకపోవడం అమాయకత్వానికి నిదర్శనం. చిన్న పిల్లల వైద్య నిపుణులు పిల్లల ఆరోగ్య విషయాల్లో అప్రమత్తంగా ఉండాల్సిన ఆవశ్యకతను చెబుతున్నారు. తాజాగా ఆఫ్రికాలోని గాంబియా దేశంలో దగ్గు సిరఫ్‌తో 66 మంది చిన్నారులు మృత్యువాత పడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వైద్యులు చిన్న పిల్లల తల్లిదండ్రులకు వివిధ రకాల హెచ్చరికలు, సూచనలు చేస్తున్నారు. ఏడాది లోపు పిల్లలకు కోల్డ్‌కఫ్ సిరఫ్‌ను అసలే వాడకూడదని, దీని స్థానంలో నాసోక్లియర్ సెలెన్ నాజిల్ డ్రాప్స్ వంటివి వాడాల్సి ఉంటుంది. ఇదే సందర్భంలో పెద్దలు వాడే కాఫ్ సిరప్స్ పిల్లలకు ఎట్టి పరిస్థితులలో వినియోగించకూడదు. వాస్తవంగా పిల్లలలో దగ్గు సోకినప్పుడు మూడు నాలుగు రోజులు పెరిగి క్రమంగా తగ్గుతుంది. ప్రధానంగా నీరు ఎక్కువగా తాగిస్తే దగ్గు తగ్గడంతో పాటు దమ్ము, దగ్గు వంటివి రిలేటెడ్‌గా బ్రాంకోడేట్‌లెస్‌లు మాత్రమే వినియోగించాల్సి ఉంది. సాధారణంగా ఈ విషయంలో చిన్న పిల్లల వైద్యులకు స్పష్టమైన అవగాహన ఉన్నప్పటికి పిల్లల బరువు ఆధారంగా సిరఫ్‌ల మోతాదును ఉపయోగిస్తారు. కొంత మంది తల్లిదండ్రులు పిల్లలు ఎక్కువగా దగ్గుతున్న క్రమంలో అధిక డోస్ ఇవ్వటం వల్ల సమస్యలు సైతం ఎదురవుతాయి. ఈ క్రమంలో యాంటీ బయాటిక్స్ అధికంగా వాడటం కూడా అంత మంచిది కాదు. క్రోసిన్ సిరఫ్ కూడా వైద్యులు సూచించిన మోతాదు ప్రకారమే వాడాల్సి ఉంది. కొన్ని సందర్భాల్లో సొంత నిర్ణయాలు తీసుకోవడం, ఆహార పదార్ధాలకు, నీటికి సిరఫ్‌లకు ఎలాంటి సంబంధం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. 1980లోనే డైఇథైలిన్ గ్లైకోల్, ఇథైలిన్ గ్లైకోల్ కాంబినేషన్‌లో తయారుచేసే సిరఫ్‌లను నిషేదించారు. అప్పట్లో ఈ కాంబినేషన్‌తో తయారైన సిరఫ్‌లతో కోల్‌కతాలో మరణాలు సైతం సంభవించాయి. అప్పటి నుంచి దేశంలో ఆ కాంబినేషన్‌తో తయారయ్యే సిరఫ్‌లను నిషేదించిన అనంతరం ఆఫ్రికాలో వాడిన సిరఫ్‌లు ప్రస్తుతం దేశంలో ఎక్కడా వినియోగించనందున ఎలాంటి భయాందోళనలు చెందవద్దని ఫీడియాట్రిక్, నిలోఫర్ దవాఖాన ప్రొఫెసర్ డాక్టర్ ఉషారాణి సూచిస్తున్నారు. ఇదిలా ఉండగా వైద్యుడి ప్రిస్క్రిప్షన్ ఆధారంగానే 6 ఏండ్ల లోపు పిల్లలకు దగ్గు, జలుబు సందర్భంలో సిరఫ్‌లను ఎట్టి పరిస్థితులలో ఎక్కువగా వాడరాదు. ఏడాది లోపు శిశువులకు కాఫ్ కోల్డ్ సిరఫ్‌లను అసలే వినియోగించకూడదు. ఒకవేళ దగ్గు తగ్గకుండా ఉంటే డాక్టర్ సూచన మేరకు నాసోక్లియర్ సెలన్ నాజల్ చుక్కల మందునే వాడాలి తప్ప నిర్ణీత సమయంలోనే సరైన కొలతలు మోతాదులో బరువు ఆధారంగా వాడాల్సి ఉంటుంది. దగ్గు తీవ్రంగా ఉన్న సందర్భాల్లో తరచు నీరు త్రాగించడం, పిల్లలకు యాంటి బయోటిక్స్ ఇవ్వకుండా ఉంటే మంచిది. ఏది ఏమైనా నిరక్షరాస్యులైనా, అక్షరాస్యులైనా పిల్లల ఆరోగ్య విషయాల్లో వైద్యుడి సలహాలు, సంప్రదింపులు, సూచనల మేరకే మందులను వినియోగిస్తే వ్యాధుల బారి నుండి కాపాడుకోవటానికి ప్రాణాపాయాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

# దసరా మద్యం కిక్కు రూ.4 కోట్ల 60 లక్షలు

మొదటి పేజీ తరువాయి



**రూ.4.60 కోట్లు అధికంగా...:** రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా 48 వైన్స్‌లు ఉన్నాయి. అందులో సిరిసిల్ల పట్టణంలో 8 ఉన్నాయి. జిల్లాలో బార్ అండ్ రెస్టారెంట్లు 8 ఉన్నాయి. సిరిసిల్ల సిద్దిపేట నుండి ఇండియన్ మేడ్ లిక్కర్(ఐఎంఎల్) డిపో నుంచి విస్కీ, బార్లు సరఫరా అవుతాయి. గత సంవత్సరం 2021లో దసరాకి 15 రోజుల ముందు నుండి 26,786 విస్కీ కాటన్‌లు, 43,506 బీర్ల కాటన్‌లు విలువైన రూ.25 కోట్ల 30 లక్షల మద్యంను జిల్లా మద్యం ప్రియులు తాగేశారు. ఈ ఏడాది పండుగ సందర్భంగా రూ.29 కోట్ల 9 లక్షల విలువైన 24,615 విస్కీ కాటన్‌లు, 52,893 బీర్ల కాటన్‌లు అమ్మకాలు జరిగాయి. ఈసారి 4 కోట్ల 60 లక్షల మద్యం అధికంగా మద్యం ప్రియులు గుటకేశారు. గత సంవత్సరం విస్కీ కాటన్‌లు అధికంగా అమ్ముడుపోగా ధరలు పెరగడంతో ఈ పండగకి విస్కీ కాటన్ల అమ్మకం తగ్గింది. బీర్ల కాటన్‌ల అమ్మకాలు పెరిగాయి. పెద్దలు, యువకులు ఆరోగ్యాన్ని ఖతర్ చేయకుండా పెద్ద ఎత్తున తాగుతుండడం ఆందోళన కలిగిస్తుంది. ముఖ్యంగా చీకటి పడిన ఎక్సైజ్ అధికారులు(ఐఎంఎల్) డిపోలోనే మకాం వేసి లక్ష్యం కోసం వ్యాపారులతో సరుకు కొనుగోలు చేయించడం గమనార్హం.

# ఆస్తికోసం రామకృష్ణ కాలనీలో మహిళ దారుణ హత్య

మొదటి పేజీ తరువాయి



రోజు లాగానే గురువారం రాత్రి భోజనం చేసి నిద్రపోయారు. అర్ధరాత్రి దాటిన తర్వాత వారి ఇంట్లోకి చొరబడి గుర్తుతెలియని వ్యక్తులు సులోచన, ఆమె తల్లి రాధవ్వపై కత్తులతో దాడి చేశారు. కత్తిపోట్లకు గురైన సులోచన అక్కడికక్కడే మృతి చెందింది. రాధవ్వకు తీవ్రగాయలయ్యాయి. సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్సై వివరాలు నమోదు చేసుకున్నారు. కుటుంబ కలహాలా? దుండగుల పనా? అనే కోణంలో విచారణ చేస్తున్నట్లు తెలిపారు. అనుమానితులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

**ఘటన స్థలాన్ని పరిశీలించిన ఏసీపీ...:** ఘటన స్థలాన్ని రూరల్ ఏసీపీ కరుణాకర్ రావు పరిశీలించారు. విచక్షణా రహితంగా దుండగులు కత్తితో పోడవడంతోనే సులోచన మృతి చెందినట్లు తెలిపారు. ఇద్దరు వ్యక్తులు వంటగది నుంచి లోపలికి వచ్చినట్లు ప్రాథమికంగా గుర్తించామన్నారు. పూర్తి విచారణ తర్వాత దుండగులను పట్టుకుంటామని పేర్కొన్నారు. కాగా, ప్రశాంతంగా ఉంటున్న రామకృష్ణ కాలనీలో హత్య జరగడం సంచలనంగా మారింది. దీంతో గ్రామం ఉలిక్కిపడింది. సంఘటన స్థలాన్ని రూరల్ ఏసీపీ కరుణాకర్ రావుతో పాటు తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్‌రెడ్డి, ఎస్సై ప్రమోద్ రెడ్డిలు పరిశీలించారు.





# గల్లంతైన పూజారి మృతదేహం లభ్యం

**చొప్పదండి ప్రభాతవార్త:**



మల్యాల మండల పరిధిలోని తాటిపెల్లిలో దుర్గాదేవి నిమజ్జనంలో అపశృతి దొర్లి పూజారి బింగి ప్రసాద్ కెనాల్‌లో పడిపోగా, ఆయన మృతదేహం చొప్పదండి మండల పరిధిలోని రెవెల్లి ఎస్ఆర్ఎస్‌పి కెనాల్ వద్ద లభ్యమైనట్లు ఎస్సై ఉపేంద్రచారి తెలిపారు. శుక్రవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో రెవెల్లి ఎస్ఆర్ఎస్‌పి కెనాల్ వద్ద అతని శవం లభ్యం కాగా మృతుని సోదరుడు బింగి వేణు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పంచానామా అనంతరం సంఘటన స్థలంలోనే డాక్టర్‌తో పోస్టుమార్టం నిర్వహించి శవాన్ని మృతునిబందువులకు అప్పగించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# ఏనుగు మోహన్ రెడ్డిని పరామర్శించిన కెడిసిసి చైర్మన్ ముప్పాల రాంచందర్ రావు.

**బీర్‌పూర్,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తాళ్లదర్మారం గ్రామ సర్పంచ్,మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు నల్ల మహిపాల్ రెడ్డి మామ



ఏనుగు మోహన్ రెడ్డి కొన్ని రోజుల క్రితం ద్విచక్ర వాహనం నుండి ప్రమాదవశాత్తు గాయపడి కోమాలోకి వెళ్లగా,వారి ఇంటికి వెళ్లి పరామర్శించిన కెడిసిసి చైర్మన్ ముప్పాల రాంచందర్ రావు.వెంట రైతుబంధు జిల్లా మెంబర్ కొలుముల రమణ,మండల రైతు సమన్వయ సమితి మెరుగు రాజేశం,తెరాసా పార్టీ అధ్యక్షులు నరపాక రమేష్,పార్టీ ఉపాద్యాక్షులు సదాల అశోక్,కొల్వాయి సర్పంచ్ సుగుణమారుతీ,బీర్పూర్ మండల తెరాస నాయకులు జాడి నాగేష్,ఏనుగు ఎల్లారెడ్డి,బద్ది భీమయ్య పాల్గొన్నారు.

# గ్రూప్-1 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

గ్రూప్-1 పరీక్షాకేంద్రాలలో పరీక్ష రాసే అభ్యర్ధులకు ఇబ్బందులు కలగకుండా అన్నిసౌకర్యాలు ఏర్పాటుచేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశించారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని ఆర్యభట్ట హైస్కూల్, జనగామ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ కళాశాలలో ఏర్పాటు చేయనున్న గ్రూప్-1 పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్ సంబంధిత అధికారులతో కలిసి సమీక్షించారు. స్కూల్‌లో తరగతి గదులను పరిశీలించి గదుల పట్ల సంతృప్తి వ్యక్తంచేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 16వ తేదీన జిల్లాలో నిర్వహించే గ్రూప్-1 పరీక్షలకు 14కేంద్రాల్లో 3,410మంది హాజరవుతున్నందున పరీక్షల నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాలన్నింటిలో గాలి, వెలుతురు వచ్చే గదులనే ఎంపిక చేయాలన్నారు. గర్భిణీ మహిళలు, దివ్యాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. అన్నిపరీక్షా కేంద్రాలలో ప్రధానంగా సీసీకెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షలను సజావుగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు నిర్వహణ ఏర్పాట్లను పక్కాగా చేపట్టాలన్నారు. ప్రతీ కళాశాలలోనూ పరీక్షలు రాసే అభ్యర్థుల సెల్‌ఫోన్లు, వాచీలు, ఇయర్‌రింగ్స్, ఇతర వస్తువులు బ్యాగులు భద్రపరిచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, డీఆర్‌డీఏ పీడీ జి.రాంరెడ్డి, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోలు మధుమోహన్, కృష్ణవేణి, జిల్లా విద్యాశాఖ అధికారి రాము, ఆర్యభట్ట పాఠశాల కరస్పాండెంట్ సురేష్‌చంద్ర భరత్, జనగామ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, కలెక్టర్ కార్యాలయం ఏవో మస్తాని, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నూర్‌భాష సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు ఎన్నిక

**శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల పట్టణ నూర్‌భాష(దూదేకుల)సంక్షేమ సంఘం నూతన



కార్యవర్గ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఈ నెల 9వ తేదినా నిర్వహింస్తున్న పట్టణ నూర్బాషా సంక్షేమ సంఘ ప్రమాణ స్వీకారానికి హాజరు కావాలని ఆహ్వా నాన్ని అందజేశారు.ఈ సందర్బంగా నూర్బాష సంక్షేమ సంఘం అధ్య క్షులు అబ్దుల్ అజీమ్,నూతన కార్యవర్గానికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్‌కెఎన్‌ఆర్ గ్రౌండ్‌కు హైమాస్ లైట్ ఏర్పాటుకు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఆదేశం

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

ఎస్‌కెఎన్‌ఆర్ వాకర్స్ అసోసియేషన్,15 వార్డు కౌన్సిలర్ మల్లిఖార్జున్



ఆధ్వర్యంలో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కలిసి ఎస్‌కెఎన్‌ఆర్ గ్రౌండ్‌లో హైమాస్ లైట్ ఏర్పాటు గురించి విన్నవించడం జరిగింది.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే హైమాస్‌లైట్‌ను వెంటనే ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అడగగానే స్పందించిన ఎమ్మెల్యే వాకర్ సభ్యులందరు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్ర నర్సయ్య,లక్ష్మారెడ్డి ,శ్రీనివాస్, గంగాధర్,ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఇవాళ విధ్యుత్ అంతరాయం

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*

జగిత్యాల పట్టణ సబ్‌స్టేషన్ విద్యానగర్‌లో మెయింటేన్స్ దృష్ట్యా జగిత్యాల టౌన్-2 సెక్షన్ పరిధిలోని విద్యానగర్,సంతోషనగర్,మిసిన్ కాంఫౌండ్,హనుమాన్‌వాడ,పోచమ్మవాడ,నంతారిపేట,గంజ్ ఏరియా,బ్రాహ్మణవాడ,ఓల్డ్ బస్టాండ్ ఏరియా గొల్లపల్లి రోడ్,శంకులపల్లి ఏరియాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని,వినియోగధారులు సహకరించగలరని విధ్యుత్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*కోరుట్ల, ప్రభాతవార్త*

పట్టణంలోని పిబి.గార్డెన్స్‌లో 1994-95సంవత్సరంలో ఆదర్శ విద్యాలయంలో చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం జరిగింది. విద్యార్థులంతా చిన్ననాటి మదుర జ్ఞాపకాలను, చిలిపి చేష్టలను నెమరు వేసుకొని ఆనందంగా గడిపారు. విద్యార్థుల కుటుంబాలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్ర మంలో పూర్వ విద్యార్థులు మనోజ్‌రావు, ఆనంద్, రమేష్, వినోద్, క్రాంతి, మనోహర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 10న శ్రీవేంకటేశ్వర, సాయిబాబా ఆలయాల హుండీల లెక్కింపు

*కోరుట్ల, ప్రభాతవార్త*

పట్టణంలోని అతిపురాతనమైన ఆలయం శ్రీవేంకటేశ్వరాలయం ఆలయ హుండీలను లెక్కించనున్నట్లు ఆలయ ఈఓ విక్రమ్ తెలిపారు. సోమవారం మధ్యాహ్నం 2గంటలకు దేవాదాయ, ధర్మదాయ శాఖ అధికారుల సమక్షంలో హుండీ లెకి ్కంపు ఉంటుందని, ఈ లెక్కింపు భక్తులు హాజరు కావాలని సూచించారు. అలాగే స్థానిక షిర్డీ శ్రీసాయిబాబా భక్త సమాజం ఆధ్వర్యంలో ఈ నెల 10న దేవాలయ మండపంలో హుండీలను విప్పి లెకి ్కంచనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు చిద్రాల భూమయ్య తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త*

పట్టణంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ మరమ్మత్తుల దృష్ట్యా మధ్యాహ్నం 3గంటల నుండి 5గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగు తుందని ఏఈ శ్యామ్ తెలిపారు. విద్యుత్ అంతరాయనికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

## వర్షాలకు కూలిన ఇండ్లు

*చొప్పదండి ప్రబాతవార్త:*

మండల పరిధిలోని కాట్నపల్లి గ్రామ అనుబంధ గ్రామము మల్లన్నపల్లిలో



గురువారం రాత్రి కురిసిన వర్షాలకు రెండు ఇండ్లు కూలిపోయాయి. ఈ మేరకు బండారి కనుకయ్య, భక్తు నారాయణల ఇండ్లు వర్షానికి కూలినాయి. మండల తహసీల్దార్ మోఖాపై విచారణ చేసి ఆర్థిక సహాయం అందించాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

## పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలి

**-జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్**

*చొప్పదండి ప్రబాతవార్త:*

నూతనంగా నిర్మిస్తున్న పార్లమెంట్ భవనానికి డా. బి.ఆర్. అంబేద్కర్ పేరును పెట్టాలని జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బి.ఆర్. అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి ప్రపంచంలోనే మంచి గుర్తింపు ఉందని అన్నారు. దళిత సామాజిక వర్గాలతో పాటు సమాజంలోని అన్ని వర్గాలకు సమన్వయం చేసిన మహానుబావుడు డా. బి.ఆర్. అంబేద్కర్ అని అన్నారు. దళిత జాతిలో పుట్టి ప్రపంచం గర్వించదగిన రీతిలో కీర్తిని గడించారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పెరు పేట్టాలని అన్నారు. ఆయన సేవలను గుర్తించి పేరు పెట్టాలని లేకుంటే దళిత సంఘాల ఆద్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.



## తెలంగాణారాష్ట్ర మున్నూరుకాపు సంఘం యూత్ సెక్రటరీగా శ్రీరాం మధూకర్

*ప్రభాతవార్త,గంగాధర*

తెలంగాణారాష్ట్ర మున్నూరుకాపు సంఘం యూత్‌సెక్రటరీగా గంగాధర మండల పరిషత్ అధ్యక్షులు శ్రీరాం మధూకర్ పటేల్‌ను నియమించినట్లు తెలిపారు. రాష్ట్ర మున్నూరుకాపుసంఘం అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ ఆద్వర్యంలో జరిగిన విస్తృతస్థాయి సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. సంఘంలోని కార్యకలాపాలలో చురుకుగా పాల్గొంటూ సంఘం బలోపేతానికి కృషి చేసినందుకు ఈ నియామాకం చేయడం తనపై నమ్మకం ఉంచి పదవి ఇవ్వడంపై గౌరవ అధ్యక్షులు వద్దిరాజు రవిచంద్రకు,మహిళాగౌరవ అధ్యక్షురాలు లలితరాఘవేంద్రపటేల్‌కు,వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లా హరిశంకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## చెక్కపల్లి గ్రామంలో అమ్మవారి శోభయాత్ర

*వేములవాడరూరల్, ప్రభాతవార్త :*

వేములవాడ రూరల్ మండలంలోని చెక్కపల్లి దుర్గాదేవి ఉత్సవ కమిటీ



ఆధ్వర్యంలో అమ్మవారి శోభాయాత్ర ఘనంగా ప్రారంభమైంది. ఇట్టి కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు ఆడపడుచులు ఆటపాటలతో నృత్యాలతో అమ్మవారి శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు.

## జాతీయ అవార్డు గ్రహీతకు సన్మానం

*ఎలిగేడు,ప్రభాతవార్త :*

సామాజిక కార్యక్రమాలు నిరుపేదలను ఆదుకోవడం ఆర్థిక సహాయం చేయడం రక్తదానా లాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ మీకు మీకోసం



ఫౌండేషన్ ఛైర్మన్ కోడూరు మహేష్‌కు జాతీయ అవార్డ్ ఎంపిక చేయడం శుక్రవారం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మానుమండ్ల సంతప్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ అవార్డు రావడంతో నాకు బాధ్యత మరింత పెరింగింది అన్నారు. భవిష్యత్తులో అందరి సహాయ సహకారాలతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మానుమల్ల శ్రీనివాస్,అరుణ్,ఉమాపతి,చంటి అరవింద్ మింటూ సునీల్,రాజు ,శ్యామ్,మనోజ్,వంశీ,శ్రీనివాస్,సంపత్తులు పాల్గొన్నారు.

## ఉరివేసుకొని యువకుడు మృతి

*ఎలిగేడు,ప్రభాతవార్త :*

17 మండల కేంద్రానికి చెందిన ముంజంపల్లి శ్రీకాంత్ 22 బుధవారం ఉరివేసుకొని మృతి చెందినట్లు జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు. జూలపల్లి ఎస్సై కథనం ప్రకారం మృతుడు ప్రైవేట్ ఎలక్ట్రిషన్‌గా పనిచేస్తున్నాడని నెలరోజుల క్రితం 40,000 పెట్టి బైక్ ఉండగా మళ్లీ బైక్ ఎందుకు కొన్నామని తండ్రి మందలించడంతో మనస్థాపానికి గురై చీరతో ఉరివేసుకొని మృతి చెందినట్లు ఎస్సైతెలిపారు. మృతుని తండ్రి ముంజంపల్లి నారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు.



## పాలకుర్తి మండల తెరాసా పార్టీ అధ్యక్షునిగా ఇంజపురి నవీన్

పాలకుర్తి, ప్రభాతవార్త.



పాలకుర్తి మండలం తెరాసా పార్టీ అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన ఇంజపురి నవీన్ కుమార్‌ను శుక్రవారం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నియమించారు. ఈ మేరకు ఆయన క్యాంప్ కార్యాలయంలో ఇంజపురి నవీన్‌కు నియామకపు ఉత్తర్వులను అందజేశారు. గత కొన్ని నెలల నుంచి మండల తెరాసా అధ్యక్ష పదవీ ఖాళీగా ఉంది. గతంలో అధ్యక్షునిగా వ్యవహరించిన వ్యక్తి ఆర్ఎఫ్‌సిఎల్ వ్యవహారంలో జైలు పాలు కావడంతో ఖాళీగా ఉంది. దీంతో తదుపరి అధ్యక్షుని నియామకం కోసం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సుదీర్ఘ కసరత్తు చేసి మండలానికి చెందిన నాయకులందరితో మంతనాలు, అభిప్రాయ సేకరణ చేసిన అనంతరం ఏకాభిప్రాయంతో ఇంజపురి నవీన్‌ను మండల పార్టీ అధ్యక్షునిగా ఖరారు చేశారు. ఇంజపురి నవీన్ గత కొన్ని సంవత్సరాల నుంచి విజయమ్మ ఫౌండేషన్ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. కరోనా సమయంలో విజయమ్మ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను ఇంజపురి నవీన్ మండలంలోని అన్ని గ్రామాలకు తీసుకెళ్లారు. విద్యాధికుడు, అందరితో సత్సంబంధాలను కొనసాగించే నవీన్‌ను ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మండల అధ్యక్షునిగా నియమించడం పట్ల పలువురు నేతలు సంతోషం వ్యక్తం చేశారు. రానున్న కాలంలో అందరి సహాయ, సహాకారాలతో అందరిని కలుపుకొని మండలంలో పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని, ప్రభుత్వ పరంగా ఉండే సేవా కార్యక్రమాలను కూడా అర్హులందరికీ అందే విధంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఇంజపురి నవీన్ కుమార్ పేర్కొన్నారు. ఇంజపురి నవీన్‌కుమార్‌కు నియామకపు పత్రాన్ని ఎమ్మెల్యే కోరుకంటి చందర్, వైస్ ఎంపిపి ఎర్రం స్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లం రాజయ్య తదితరుల సమక్షంలో అందజేశారు.

## 1992-93 సం. పూర్వ విద్యార్థినిల ఆత్మీయ సమ్మేళనం

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



పట్టణంలోని వాసవిగార్డెన్స్‌లో ప్రభుత్వ బాలికల ఉన్నత సెకండియర్ హైస్కూల్‌లో చదివిన 1992-93 సం. బ్యాచ్ విద్యార్థినిల ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం జరిగింది. ఇట్టి సమ్మేళనంలో విద్యార్థినిలు అందరూ ఒకచోట చేరి పూర్వపు విషయాలను గుర్తు చేసుకుంటూ ఒకరికొకరు అనందాలను పంచుకుని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పోలా విజయలక్ష్మి, ఉమాదేవి, మంజులత, రజిని, రూప, మమత, రాణి, గాయత్రి, పుష్పలత, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తనయ శ్రీనిక రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జడ్‌పిటిసి

జమ్మికుంట, ప్రభాత వార్త:



ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి తనయ శ్రీనిక రెడ్డి జన్మదిన వేడుకలు టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి తనయ శ్రీనిక రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శ్రీనిక రెడ్డి సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భగవంతున్ని ప్రార్థించారు. పిటిసిలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబంను పరామర్శించిన కార్మిక సంఘాల నాయకులు

రామగిరి, అక్టోబర్ 07, ప్రభాతవార్త



రామగిరి మండలంలోని బేగంపేట్ గ్రామంకు చెందిన సింగరేణి (ఏఎల్‌పి) కార్మికుడు ఇటీవలే మరణించగా వారి కుటుంబంను ఆర్జీ3 టీబీజీకేఎస్, ఆర్జీ3 ఐఎన్‌టీయూసీ ఇరు కార్మిక సంఘాల నాయకులు వేర్వురుగా పరామర్శించిన సానుభూతి వ్యక్తం చేశారు. వివరాల్లోకి వేళ్ళితే శుక్రవారం రామగిరి మండలంలోని బేగంపేట్ గ్రామంకు చెందిన సింగరేణి కార్మికుడు సందెల లక్ష్మయ్య ఇటీవలే ఆనార్యోగ కారణాలతో మరణించారు. కాగా వారి ఇంటికి వెళ్ళిన ఇరు కార్మిక సంఘాల నాయకులు వేర్వురుగా ఆర్జీ3 టీబీజీకేఎస్, ఐఎన్‌టీయూసీ కార్మిక సంఘాల నాయకులు మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. అనతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి, కార్మిక నాయకులు ఆర్జీ3 మాజీ ఉపాధ్యక్షులు నాగేల్లి సాంబయ్య, మాజీ జెడ్పటీసీ గంట వెంకటరమణరెడ్డి, ఆర్జీ3 ఐఎన్‌టీయూసీ నాయకులు ఓసీపీ2 ఫిట్ సెక్రటరీలు ఊయ్యాల కుమార్ స్వామి గౌడ్, మంగయ్య, బిక్షనాయక్, శ్రీనివాస్ చారి, తదితరులున్నారు.

## నేడు ఐదు గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలంలోని 33/11 కెవి మద్దుట్ల సబ్ స్టేషన్ పరిధీలో శనివారం మరమ్మత్తు పనులు చేపడుతున్నందున విద్యుత్ సరఫరాలో స్వల్ప అంతరాయం ఏర్పడుతుందని,త వినియోగదారులు సహకరించాలని రామన్నపేట విద్యుత్ ఏఈ శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు సబ్ స్టేషన్ పరిధీలో గల రామన్నపేట, నూకపల్లి, మాద్దుట్ల, గొల్లపల్లి, గొర్రె గుండం గ్రామాల్లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. గృహ, వ్యవసాయ, వాణిజ్యరంగ వినియోగదారులు సహకరించాలని ఏఈ శ్రీనివాస్ కోరార

## జమ్మికుంటలో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఎల్ఐసి ఏజెంట్ల నిరసన, ధర్నా

**నల్ల బ్యాడ్జీలతో 35వ రోజు కొనసాగిన ఎల్ఐసి ఏజెంట్ల నిరసనలు**

జమ్మికుంట, ప్రభాత వార్త:



దేశవ్యాప్తంగా ఎల్ఐసి ఏజెంట్లు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఎల్ఐసి ఏజెంట్లు నల్ల బ్యాడ్జీలు ధరించి చేపట్టిన నిరసన కార్యక్రమం శుక్రవారం నాటికి 35 రోజుకు చేరుకుంది. ఇన్సూరెన్స్ రంగంలో దిగ్గజమైన ఎల్ఐసికి పునాదులైన ఏజెంట్లు పసలేని విధానాలతో ప్రస్తుతం రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి దాపురించిందని యూనియన్ నేతలు వాపోయారు. లియాఫీ ఆల్ ఇండియా పిలుపు మేరకు ఎల్ఓ జమ్మికుంట ఆఫీసుల ముందు ఎల్ఐసి ఏజెంట్లు ధర్నా నిర్వహించారు. అందులో బాగంగా జమ్మికుంట ఎల్ఐసి కార్యాలయం ముందు ఎల్ఐసి ఏజెంట్లు నిరసన కార్యక్రమాలు చేపట్టి నినాదాలతో హోరెక్కించారు. డిమాండ్ల సాధన కోసం ఏజెంట్లు చేసిన నినాదాలు మిన్నంటాయి. దీంతో ఐఎల్సి కస్టమర్లు వారి నిరసన కార్యక్రమానికి మద్దతు పలికారు. ఎల్ఐసి ఏజెంట్ల న్యాయమైన డిమాండ్లు ఇవి.... ఏజెంట్ల కమీషన్ తగ్గించకూడదని, పాలసీ దారుల జీఎస్‌టి లోన్ పే తీసివేయాలని, ఏజెంట్ల టర్మిన్సూరెన్స్ పెంచాలని, ఏజెంట్ల మెడీ క్లైమ్ పెంచాలని, పాలసీదారుల బోనస్‌ను పెంచాలని, ఏజెంట్ల బోనస్‌ను పెంచాలని, ఏజెంట్ల గ్రాడ్యుకేట్ని పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ లియాఫీ పంజాల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి చందుపట్ల నరసింహా రెడ్డి, కోశాధికారి బాలసాని రవీందర్, ఉపాధ్యక్షులు కొండ తిరుపతి, ఎగ్గేటి కుమారస్వామి, చంద్రగుప్త, పకిడి మొగిళి, జక్క శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు ముకిరాల సంపత్ రావు, ఏబూసి శ్రీనివాస్, కుమారస్వామి, రమేష్, బవానంద స్వామి, రమేష్, దేవాల్ రెడ్డి, ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.




## ఏఐటియుసి పోస్టర్ ఆవిష్కరణ

శంకరపట్నం, ప్రభాత వార్త:

ఈనెల 22న ఏఐటియుసి 7వ జిల్లా మహాసభలు కరీంనగర్‌లో రెవెన్యూ గార్డెన్‌లో జరుగుతాయని సిపిఐ మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య



ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శుక్రవారం అంబేద్కర్ విగ్రహం వద్ద పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... కేంద్రప్రభుత్వం ట్రేడ్ యూనియన్లను దెబ్బతిసే విధంగా వ్యవహారిస్తోందన్నారు. బిజెపి ప్రభుత్వం అన్ని రంగాల్లో దోపిడి చేస్తుందని, హక్కులను హరించి సంఘటితం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల అధ్యక్షులు ఎండి. బాదుల్లా, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి కన్నం సదానందం, వెంకటస్వామి, పరమేష్, జాను, భాషా, రవి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య విద్యార్థికి ఆర్థిక సహాయం

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన అక్కపాక రుచిత అనే డెంటల్ వైద్య విద్యార్థికి 4వ సంవత్సరం పూర్తి చేస్తున్నందున ప్రతి సంవత్సరం మాదిరిగానే యుప్ టివి అధినేత పాడి ఉదయనందన్ రెడ్డి వైద్య ఖర్చుల నిమిత్తం పంపించగా శుక్రవారం తమ నాయకులైన మాజీ జడ్‌పిటిసి ప్రభాకర్, మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్యలతో ప్రతినిధులు విద్యార్థినికి చెక్కును అందజేశారు.

## దాడి చేసి గాయపర్చిన వ్యక్తిపై కేసు నమోదు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన నోముల రామ్ రెడ్డిపై అదే గ్రామానికి చెందిన కాంతాల కరుణాకర్ రెడ్డి పాత భూమి గొడవలను దృష్టిలో ఉంచుకుని శుక్రవారం రామిరెడ్డిపై దాడి చేసి గాయపర్చినందున బాధితుని భార్య విజయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపారు.

## విద్యుత్ ఎఇగా భాద్యతలు చేపట్టిన అమ్ములు

గూడూరు, అక్టోబర్ 7, ప్రభాతవార్త

మండలంలోని అయోధ్యాపురం విద్యుత్ సెక్షన్ నూతన ఎఇగా కొండేటి అమ్ములు శుక్రవారం భాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ ఎఇగా పని చేసిన చిరంజీవి నెక్కొండ మండలానికి బదిలీపై వెళ్లగా అమ్ములు అతని స్థానంలో బదిలీపై వచ్చారు. గూడూరు విద్యుత్ ఎడిఇ కవితకు తన జాయినింగ్ రిపోర్టు అంద జేసారు. కాగా శుక్ర వారం అయోధ్యాపురం ఎఇగా విధుల్లో చేరిన అమ్ములు బదిలీపై వెళుతున్న ఎఇ నుండి చార్జి తీసుకున్నారు. సెక్షన్ విద్యుత్ సిబ్బంది నూతన ఎఇకి స్వాగతం పలికారు.



# సిఎం కెసిఆర్ దేశ రాజకీయాల్లో సైతం రాణించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.



సిఎం కెసిఆర్ దేశ రాజకీయాల్లో సైతం రాణించాలని తెరాసా మైనారిటీ నాయకులు ఆకాంక్షించారు. తెరాసా పార్టీ బిఆర్ఎస్ జాతీయ పార్టీగా మార్చిన సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం గోదావరిఖని జమా మసీద్ వద్ద మిఠాయిలు పంచుకొని సంబురాలు జరుపుకున్నారు. దేశ ప్రజలు సిఎం కెసిఆర్ పాలనను ఆకాంక్షిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్ రఫీఖ్, సిరాజ్, హమీద్, హఫీజ్, ఫయాజ్, అలీ, ఫారిద్, జుబేర్, తాజ్, అక్బర్, ముస్లిం సోదరులున్నారు.

## నాగ్‌పాల్ మీతి కార్మిక వర్గానికి తీరని లోటు-

**హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహద్**

గోదావరిఖని, ప్రభాతవార్త.




ప్రముఖ సోషలిస్ట్ నాయకులు, జాతీయ అంతర్జాతీయ ఖ్యాతి గడించిన ట్రేడ్ యూనియన్ నాయకులు ఎడి.నాగ్‌పాల్ మృతి కార్మిక వర్గానికి తీరని లోటని హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్ పేర్కొన్నారు. స్థానిక గోదావరిఖని చౌరస్తాలోని హెచ్ఎంఎస్ సెంట్రల్ ఆఫీస్‌లో ఆర్జీ 1 ఉపాధ్యక్షులు తోట వేణు ఆధ్వర్యంలో శుక్రవారం నాడు నిర్వహించిన సంస్మరణ సభకు రియాజ్ అహ్మద్ హాజరై నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నాగ్‌పాల్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో హెచ్ఎంఎస్ శ్రేణులు తోట వేణు, తూడి రామస్వామి, బండారి రాయలింగు, డేవిడ్, సంతోష్, లక్ష్మణ్, యూనుస్, శ్రీనివాస్ తదితరులున్నారు.

## ఘనంగా పద్మాకర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

చొప్పదండి ప్రబాతవార్త:

కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పట్టణంలోని శ్రీ క్రిష్ణవేణి



ట్యాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈమేరకు పాఠశాల ఇంచార్జీ మేడి శంబయ్య ఆద్వర్యంలో పట్టణంలోని ఎస్‌బిఐ బ్యాంకు వద్ద జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ జిల్లా బిసి సెల్‌ప్రధాన కార్యదర్శి గుర్రం రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అదికార ప్రతినిది కనుమల్ల రాజశేఖర్, బండారి అనిల్, మావురం రాములు, నిజానపురం చందు, సంబోజి సునిల్, కొత్తూరి మహేష్, బొడిగే తిరుపతి, వడ్లూరి లచ్చయ్య, భూమయ్య, శ్రావణ్, తదితరులు పాల్గోన్నారు.

## పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 ఏరియా గౌతమీ గెస్ట్ హౌస్‌లో వ్యక్తిగత పరిశుభ్రతపై హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పద్మ శుక్రవారం తనిఖీ చేశారు. ఆహార భద్రత, ప్రాముఖ్యత, వ్యక్తిగత ఆరోగ్యంపై, ఫుడ్ హాండ్లర్స్‌కు అవగాహన కల్పించడం జరిగింది. భోజనం వండే ముందు గానీ, ఆహారాన్ని తాకే ముందుగానీ చేతులను బాగా శుభ్రం చేసుకోవాలని, కిచెన్, ఫ్రిడ్జ్ డైనింగ్ హాల్‌ను శుభ్రంగా ఉండే విధంగా చూడాలని, స్టోర్స్ రూమ్‌కు మేష్ బిగించాలని తెలిపారు. వారి వెంట హెల్త్ ఇన్‌స్పెక్టర్ రామకోటి ఉన్నారు.



# బి(టి)ఆర్ఎస్ యువ నేతకు సన్మానం

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



బి(టి)ఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్‌కు బి(టి)ఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానం చేశారు. ఇటీవల మండలంలోని గొల్లపల్లి నుంచి కాళేశ్వరం వరకు యువ చైతన్య పాదయాత్ర దిగ్విజయంగా పూర్తి చేశారని అభినందించారు. కార్యక్రమంలో బి(టి)ఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిన్‌రెడ్డి కిషన్ రెడ్డి, మండల కో ఆప్షన్ మెంబర్ ఎండి.ఇంతియాజ్, మాజీ జడ్పిటిసి మేకల సంపత్ యాదవ్, నాయకులు గుర్రం లక్ష్మిమల్లు, గడప క్రిష్ణమూర్తి, రాచకొండ రవి, తాటికొండ శంకర్, నీలం శ్రీనివాస్, బాద్రపు మల్లేష్, పెండ్లి నారాయణ, మెరుగు వెంకటేశ్వర్లు, జంగపల్లి లక్ష్మణ్, అబ్బిడి సంతోష్ రెడ్డి, కొయ్యడ రవి, స్వామి, జంగపల్లి రవి, రమేష్ తదితరులున్నారు.

## మునుగోడు ప్రచారానికి బయలు దేరిన నాయకులు

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు బహుజన్ సమాజ్ పార్టీ కమాన్‌పూర్ మండల శాఖ నాయకులు మునుగోడు ప్రచారానికి శుక్రవారం తరలివెళ్లారు. జిల్లా సంఘటిత మంత్రి నక్క తిరుపతి, మంథని నియోజక వర్గ ఇన్‌చార్జి జనగామ రవి కుమార్, మండల కన్వీనర్ పూరెల్ల రాజేష్, మండల కన్వీనర్ మామిడి అనిల్, సెక్టార్ అధ్యక్షులు కొప్పుల రాజేష్, కమాన్‌పూర్ గ్రామ కన్వీనర్ నాస్తిక్ రమ్షన్ తదితరులున్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

నేడు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కమాన్‌పూర్ మండల పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఎఈ రాజేంద్ర కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కమాన్‌పూర్, రొంపికుంట సబ్ స్టేషన్‌లలో మరమ్మత్తుల దృష్ట్యా ఈ అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

## పుట్టపాక గ్రామ ఇంచార్జిగా ఎమ్మెల్యే కల్వకుంట్ల

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికకు సంబంధించి నారాయణపూర్ మండలంలోని పుట్టపాక గ్రామానికి ఇంచార్జిగా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు నియమకమయ్యారు.



కాగా శుక్రవారం పుట్టపాక గ్రామాన్ని ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు 50మంది కార్యకర్తలతో సందర్శించి అక్కడ పరిస్థితులను పరిశీలించారు. ఈసందర ్భంగా టిఆర్ఎస్ కార్యకర్తలను కలిసి పార్టీ ప్రచార కార్యకలపాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకై జ్యూట్ బ్యాగులు వాడాలి

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మున్సిపల్ కమీషనర్ సల్వాది సమ్మయ్య ఆదేశాలతో పట్టణంలోని పలు షాపులలో మున్సిపల్ సిబ్బంది శుక్రవారం ఆకస్మిక దాడులు నిర్వహించి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్స్, ప్లాస్టిక్ గ్లాసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్ , ప్లేట్లు గ్లాసులు వాడినచో రూ.50వేల జరిమానా విధించబడునని తెలిపారు. ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకై జ్యూట్ బ్యాగులు వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్, విష్ణు, ముజీబ్, ధర్మేంధర్, పున్నం నాయక్, మహేష్‌లు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## ఆర్థిక సహాయం అందజేసిన ఎన్ఆర్ఐ

చందుర్తి, ప్రభాతవార్త.

మండల కేంద్రానికి చెందిన రాజురి శివక్రిష్ణ అనే యువకుడు మూడు



నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలు కాగా శివ క్రిష్ణ దీనగాదను చందుర్తి స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ ఎండి అజీమ్ సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయగా విషయం తెలుసుకున్న రుద్రంగి గ్రామానికి చెందిన దుబాయ్ అద్నాన్ కారు వాషింగ్ కంపెనీ అధినేత, ఎన్ఆర్ఐ బొల్లి కుమార్ శుక్రవారం శివక్రిష్ణను పరామర్శించి 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఐ మోతే బాబు, బొల్లి దేవేందర్, పులి నారాయణ, కైర సాగర్ తదితరులున్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

చందుర్తి, ప్రభాతవార్త.

మండలంలోని నర్సింగాపూర్, కట్టలింగంపేట గ్రామాలకు చెందిన ఐదుగురికి సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఎంపిపి బైరగోని లావణ్య రమేష్,



తెరాసా మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, కెడిసిసి డైరెక్టర్ జలగాం కిషన్ రావులు శు క్రవారం పంపిణీ చేశారు. నర్సింగాపూర్ గ్రామానికి చెందిన కోలకాని నరేష్, సాయిని శ్రీనివాస్, కట్టలింగంపేటకు చెందిన మోత్కుపల్లి రాజయ్యకుల మంజూరైన చెక్కులను వారు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాపల్లి గంగాధర్, తెరాసా మాజీ మండల అధ్యక్షులు మారాటి మల్లిక్, నాయకులు బైరగోని రమేష్ గౌడ్, ఏనుడు శ్రీనివాస్, తెరాసా యువజన శాఖ అధ్యక్షులు గబ్బర్ సింగ్, గ్రామ శాఖ అధ్యక్షుడు జలంధర్, మురళీ, మల్లారెడ్డి, దశరథం, రాజు, దేవయ్య, శంకరయ్య, పరుశ రాములు, రాజేష్ తదితరులున్నారు.

## ఆదికవి మహార్షి వాల్మీకి జయంతిని జయప్రదం చేయండి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

శ్రీ ఆది కవి మహర్షి వాల్మీకి జయంతిని నూతన జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఈ నెల 9న నిర్వహించడం జరుగుతుందని, కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ బిసి సంఘ నాయకులు, బిసి అన్ని వర్గాల ప్రజలు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.



# మెటుపల్లి వార్త

## సోమన్న ఆలయంలో కూడా చైర్మన్‌పూజలు

**పాలకుర్తి, అక్టోబరు 7, ప్రభాతవార్త:**
పాలకుర్తిలోని శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వరంగల్



కూడా చైర్మన్ సంఘం రెడ్డి సుందర్ రాజ్‌యాదవ్ దంపతులు శుక్రవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాన్ని అర్చకులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి సీఐ వి.చేరాలు, ఆలయ ఈవో రజనీకుమారి, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పారా మిలటరీ ఎంప్లాయిస్ సొసైటీ ఎన్నిక

**జఫర్‌గడ్, అక్టోబరు 7, ప్రభాతవార్త:**
మండల పారామిలిటరీ ఎంప్లాయిస్ సొసైటీ మండల అధ్యక్షులుగా




ఐలపాక రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జనగామ జిల్లా ఎంప్లాయిస్ సొసైటీ అధ్యక్షులు డేగల సంపత్ తెలిపారు. ఈసందర్భంగా ఐలపాక రమేష్ మాట్లాడుతూ సైనికులు సరిహద్దుల్లోనే కాదని అంతర్గత దేశంలోనూ సమాజ సేవచేయడంతోపాటు సైనికుల కుటుంబాల సంక్షేమంకోసం పాటు పడుతామని పేర్కొన్నారు. పారామిలటరీ ఎంప్లాయిస్ సొసైటీ జనగామ జిల్లా సైనికులకు ఐలపాక రమేష్ కృతజ్ఞతలు తెలియచేశారు.

## తహసీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ నాయకులు

**బచ్చన్నపేట, అక్టోబరు 7, ప్రభాతవార్త:**
మండలకేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ విజయలతను బీజేపీ మండలనాయకులు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా తహీసల్దార్‌ను బీజేపీ మండల అధ్యక్షుడు సద్దిసోమిరెడ్డి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జూకంటి గణేష్, బీజెవైఎం మండల అధ్యక్షుడు బంగారు మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు శీలంకోటి రాజు, కనకయ్యగౌడ్, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పలువురి కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ కడియం

**జఫర్‌గడ్, అక్టోబరు 7, ప్రభాతవార్త:**
జఫర్‌గడ్ మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో వార్డుసభ్యురాలు నంద్యాల సత్యవతి, ఉప్పుగల్ గ్రామంకు చెందిన మాజీ ఎంపీపీ గాదెపాక అయోధ్య తండ్రి మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా తమ్మడపల్లి గ్రామంలోని సభ్యురాలు మృతిచెందడంతో మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. గత రెండురోజుల క్రితం మాజీ ఎంపీపీ గాదెపాక అయోధ్య తండ్రి పౌల్ అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే జఫర్‌గడ్ మండలంలోని సూరారం గ్రామానికిచెందిన రేవూరి రమేష్ రోడ్డు ప్రమాదానికి గురికాగా ఆయనను పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి, పీఏసీఎస్‌చైర్మన్ తీగల కరుణాకర్‌రావు, ఎంపీటీసీ ఎడ్లవెంకటస్వామి, సర్పంచ్‌లు అన్నపు పద్మఅశోక్, జైపాల్‌రెడ్డి, మల్లయ్య, నాయకులు రాజేష్‌నాయక్, మోహన్‌రావు, యాదగిరి, సుధాకర్‌బాబు, పెద్దిరెడ్డి, ప్రభాకర్,జగన్ తదితరులు పాల్గొన్నారు.



## యువత స్వయం ఉపాధిరంగాలలో రాణించాలి

**బచ్చన్నపేట, అక్టోబరు 7, ప్రభాతవార్త:**
యువకులు స్వయంగా స్వయంఉపాధి రంగాలలో రాణించాలని జనగామ జిల్లారైతుబంధు అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఎస్‌ఎస్‌బిల్డింగ్ ప్లానర్స్, జీపీ పర్మిషన్, ప్లాన్ అండ్ సర్వేయర్ బ్లూప్రింట్ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత సొంతంగా వ్యాపారంలో రాణించాలని కోరారు. బచ్చన్నపేట మండలకేంద్రంలో ప్రజలకు అందుబాటులో నూతనంగా నిర్మించబడే బిల్డింగ్‌ప్లానర్స్, జీపీ పర్మిషన్, ధరణి రిజిస్ట్రేషన్, బ్లూప్రింట్ మొదలైన సౌకర్యాలు అందించడం శుభపరిణామం అన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు బొడిగం చంద్రారెడ్డి, నాయకులు గిరబోయిన అంజయ్య, బావండ్ల కృష్ణంరాజు, పీఏసీఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, గంగం సతీష్‌రెడ్డి, దూడల కనకయ్య, గ్రామసర్పంచ్ వడ్డెపల్లి మల్లారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



## పాలకుర్తి రోడ్డు అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం

**పాలకుర్తి, అక్టోబరు 7, ప్రభాతవార్త:**
పాలకుర్తి రోడ్డు అభివృద్ధి పనుల్లో తీవ్రమైన నిర్లక్ష్యం కొనసాగుతుందని సీపీఎం మండలకార్యదర్శి మాచర్ల సారయ్య అన్నారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో నిర్లక్ష్యంగా వదిలేసిన అభివృద్ధి పనులను సీపీఎం పార్టీ ప్రతినిధులు సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా సారయ ్య మాట్లాడుతూ మూడేళ్లుగా రోడ్డు అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం చేస్తున్నాడని, అందువల్లనే పనులు పూర్తికాలేదని తెలిపారు. అధికారుల పర్యవేక్షణ కొరవడిందని, ప్రజాప్రతినిధులు పట్టించు కోవడంలేదని తెలిపారు. అభివృద్ధి పనులు త్వరగా పూర్తి కాకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతన్నారని తెలిపరాఉ. తక్షణమే పనుల పూర్తికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ఆయనవెంట జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల నాయకులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య తదితరులు



## జానపద బ్రహ్మ మామిండ్ల సాయిలును ప్రభుత్వం గుర్తించాలి

**పాలకుర్తి, అక్టోబరు 7, ప్రభాతవార్త:**
ఉద్యమాలగడ్డ పాలకుర్తికి చెందిన జానపద బ్రహ్మ కవి, కళాకారుడు మామిండ్ల సాయిలు కళాసాహిత్య చరిత్రను ప్రభుత్వం గుర్తించి జయంతి, వర్ధంతులను నిర్వహించాలని పలువురు సాహితీవేత్తలు కోరారు. శుక్రవారం మండలకేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో మామిండ్ల సాయిలు 22వ వర్ధంతిని కవులు, కళాకారులు ఐక్యవేదిక జనగామ జిల్లా ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ రాపోలు సత్యనారాయణ, సీనియర్‌జర్నలిస్ట్ మార్గం లక్ష్మీనారాయణ మాట్లాడారు. కార్యక్రమంలో మామిండ్ల రమేష్‌రాజా, ఎం.భుజేందర్, జి.కృష్ణ, సోమనరసింహాచారి, సోమేశ్వరచారి, రాపాక విజయ్ సాయికిరణ్, మోకాటి రాంబాబు, నాగరాజు, మార్గం ఫౌండేషన్ వ్యవస్థాపకులు మార్గంసాయి, సోమసత్యం, రాపర్తి కొమురయ్య, సుదర్శన్ ప్రసాద్ పాల్గొన్నారు.



రమాదేవి, మండల యూత్ అధ్యక్షులు దుబ్బాక హరీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ శాగ సురేష్, జనగామ మార్కెట్ డైరెక్టర్ నూనెముంతల యాకస్వామి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలు అందించిన వారాల

**రఘునాథపల్లి, అక్టోబరు 7, ప్రభాతవార్త:**
తెరాస పార్టీ రఘునాథపల్లి మండల అధ్యక్షుడు వారాల రమేష్ ఇటీవల వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామిని దర్శించుకోగా స్వామివారి ప్రసాదాన్ని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్యకు అందచేశారు. శుక్రవారం ఎమ్మెల్యే రాజయ్యను పార్టీ నాయకులతో వారాల రమేష్ ఎమ్మెల్యేను కలిసి ప్రసాదం అందించి దసరా శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమంలో స్టేషన్ ఘన్‌పూర్ మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, రైతుసమన్వయ సమితి మండల అధ్యక్షులు గొరిగెరవి, మండల ప్రధాన కార్యదర్శి ముసిపట్ల విజయ్, మండల సమన్వయకర్త మడ్లపల్లి సునిత, నియోజకవర్గ ప్రచార కార్యదర్శి వెంకటేశ్‌యాదవ్, నాయకురాలు దొనికెల



## వైద్య విద్యార్ధికి ఆర్ధిక సహాయం

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన అక్కపాక రుచిత అనే డెంటల్ వైద్య విద్యార్ధికి 4వ సంవత్సరం పూర్తి చేస్తున్నందున ప్రతి సంవత్సరం మాదిరిగానే యుప్ టివి అధినేత పాడి ఉదయనందన్ రెడ్డి వైద్య ఖర్చుల నిమిత్తం పంపించగా శుక్రవారం తమ నాయకులైన మాజీ జడ్పిటిసి ప్రభాకర్, మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్యలతో ప్రతినిధులు విద్యార్ధినికి చెక్కును అందజేశారు.

## ఘనంగా శ్రీనిక రెడ్డి జన్మదిన వేడుకలు



జమ్మికుంట, ప్రభాత వార్త

ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి తనయ శ్రీనికరెడ్డి జన్మదిన వేడుకలు టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్‌శ్యాం ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి తనయ శ్రీనికరెడ్డికి జన్మదినశుభాకాంక్షలు తెలిపారు. శ్రీనికరెడ్డి సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో నిండునూరేళ్ళు ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భగవంతున్ని ప్రార్ధించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి, జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్‌శ్యాం, నాయకులు కనుమల్ల గణపతి, ఎక్కెటి సంజీవరెడ్డి, దేశని కోటి, దొడ్డే ప్రసాద్, సరిగొమ్ముల వెంకటేష్, మైస మహేందర్, యాద సతీష్, పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఎల్ఐసి ఏజెంట్ల నిరసన, ధర్నా

### -- నల్ల బ్యాడ్జీలతో 35వ రోజు ఎల్ఐసి ఏజెంట్ల నిరసనలు



జమ్మికుంట, ప్రభాత వార్త

దేశవ్యాప్తంగా ఎల్ఐసి ఏజెంట్లు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఎల్ఐసి ఏజెంట్లు నల్ల బ్యాడ్జీలు ధరించి చేపట్టిన నిరసన కార్యక్రమం శుక్రవారం నాటికి 35 రోజుకు చేరుకుంది. ఇన్సూరెన్స్ రంగంలో దిగ్గజమైన ఎల్ఐసికి పునాదులైన ఏజెంట్లు పసలేని విధానాలతో ప్రస్తుతం రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి దాపురించిందని యూనియన్ నేతలు వాపోయారు. లియాఫీ ఆల్ఇండియా పిలుపు మేరకు ఎల్ఓ జమ్మికుంట ఆఫీసుల ముందు ఎల్ఐసి ఏజెంట్లు ధర్నా నిర్వహించారు. అందులో బాగంగా జమ్మికుంట ఎల్ఐసి కార్యాలయం ముందు ఎల్ఐసి ఏజెంట్లు నిరసన కార్యక్రమాలు చేపట్టి నినాదాలతో హోరెక్కించారు. డిమాండ్ల సాధన కోసం ఏజెంట్లు చేసిన నినాదాలు మిన్నంటాయి. దీంతో ఐఎల్‌సి కస్టమర్లు వారి నిరసన కార్యక్రమానికి మద్దతు పలికారు. ఎల్ఐసి ఏజెంట్ల న్యాయమైన డిమాండ్లు ఇవి.... ఏజెంట్ల కమీషన్ తగ్గించకూడదని, పాలసీ దారుల జీఎస్‌టి లోన్ పే తీసివేయాలని, ఏజెంట్ల టర్మిన్సూరెన్స్ పెంచాలని, ఏజెంట్ల మెడీ క్లైమ్ పెంచాలని, పాలసీదారుల బోనస్‌ను పెంచాలని, ఏజెంట్ల బోనస్‌ను పెంచాలని, ఏజెంట్ల గ్రాడ్యుకేట్ని పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ లియాఫీ పంజాల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి చందుపట్ల నరసింహ రెడ్డి, కోశాధికారి బాలసాని రవీందర్, ఉపాధ్యక్షులు కొండ తిరుపతి, ఎగ్గేటి కుమారస్వామి, చంద్రగుప్త, పకిడి మొగిళి, జక్క శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు ముకిరాల సంపత్ రావు, ఏబూసి శ్రీనివాస్, కుమారస్వామి, రమేష్, బవానంద స్వామి, రమేష్, దేవాల్‌రెడ్డి, ఏజెంట్లు పాల్గొన్నారు.

## నేడు ఐదు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

మల్యాల, ప్రభాతవార్త:

మల్యాల మండలంలోని 33/11 కెవి మద్దుట్ల సబ్ స్టేషన్ పరిధిలో శనివారం మరమ్మత్తు పనులు చేపడుతున్నందున విద్యుత్ సరఫరాలో స్వల్ప అంతరాయం ఏర్పడుతుందని, త వినియోగదారులు సహకరించాలని రామన్నపేట విద్యుత్ ఏఈ శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు సబ్ స్టేషన్ పరిధిలో గల రామన్నపేట, నూకపల్లి, మాద్దుట్ల, గొల్లపల్లి, గొర్రె గుండం గ్రామాల్లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. గృహ, వ్యవసాయ, వాణిజ్యరంగ వినియోగదారులు సహకరించాలని ఏఈ శ్రీనివాస్ కోరారు.

## ఎమ్మెల్సీ బండప్రకాష్‌ను కలిసిన ముదిరాజ్ నాయకులు

బచ్చన్నపేట, అక్టోబరు 7, ప్రభాతవార్త:

ఎమ్మెల్సీ బండప్రకాష్‌ను మర్యాదపూర్వకంగా ముదిరాజ్ ప్రజా ప్రతినిధులు, నాయకులు కలిశారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ బండప్రకాష్ కార్యాలయంలో వారు మర్యాదపూర్వకంగా కలిసి ముదిరాజ్‌లకు సంబంధించిన పలువిషయాలపై చర్చించారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్‌చైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మిఅంజయ్య, గోపాల్‌నగర్ ఉపసర్పంచ్ వద్ది ఎల్లయ్య, మత్స్యకారులు గ్రామశాఖ అధ్యక్షుడు వద్ది వెంకటయ్య, ముదిరాజ్ జిల్లానాయకుడు గిరబోయిన బాలసిద్దులు, ముదిరాజ్‌నాయకులు, పిట్టల రాములు, పిట్టల సాయికుమార్ పాల్గొన్నారు.

## ఏఐటియుసి పోస్టర్ ఆవిష్కరణ

శంకరపట్నం, ప్రభాత వార్త:



ఈనెల 22న ఏఐటియుసి 7వ జిల్లా మహాసభలు కరీంనగర్‌లో రెవెన్యూ గార్డెన్‌లో జరుగుతాయని సిపిఐ మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శుక్రవారం అంబేద్కర్ విగ్రహం వద్ద పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... కేంద్రప్రభుత్వం ట్రేడ్ యూనియన్లను దెబ్బతిసే విధంగా వ్యవహరిస్తోందన్నారు. బిజెపి ప్రభుత్వం అన్ని రంగాల్లో దోపిడి చేస్తుందని, హక్కులను హరించి సంఘటితం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల అధ్యక్షులు ఎండి. బాదుల్లా, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి కన్నం సదానందం, వెంకటస్వామి, పరమేష్, జాను, భాషా, రవి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## పిట్ట కొంచెం... కూత ఘనం...

### యాంకర్‌గా ముందుకు పోతున్న తేజస్విని
### చిన్ననాటి నుండి మీడియా పట్ల మక్కువ
### యాంకర్‌గా ప్రతిభను చాటుకుంటున్న వైనం
### తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే : కారుపోతుల తేజస్విని

*వెంకటాపూర్, అక్టోబర్ 7, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన కారుపోతుల తేజస్విని (సోని) యాంకర్‌గా తన ప్రతిభను ప్రదర్శిస్తూ పలువురి ఆశీస్సులు, అభినందనలు పొందుతుంది. చిన్న నాటి నుండే మీడియా పై మక్కువ పెంచుకున్న తేజస్విని పలు కార్యక్రమాల నిర్వహణలో యాంకర్‌గా రాణిస్తుంది. తన ఆసక్తిని గుర్తించిన తల్లిదండ్రులు కూడా ఆమెను ప్రోత్సహిస్తుండటంతో చిన్నతనం నుండే ఈ కార్యక్రమాలపై మక్కువ పెంచుకొని ముందుకు పోతుంది. వివరాలలోకి వెళితే.. ,లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన బిజెపి నాయకులు, రైతు కారుపోతుల దేవేందర్ వకుళా దేవి దంపతులకు ఇద్దరు కూతుళ్లు. అందులో పెద్ద కుమార్తె తేజస్విని ప్రస్తుతం ఎస్.ఆర్ యూనివర్సిటి ఇంజనీరింగ్ కాలేజిలో బిటెక్ రెండవ సంవత్సరం చదువుతుంది. ఓ వైపు చదువులో మంచి ప్రతిభను కనబరుస్తూనే మరోవైపు యాంకర్‌గా రాణిస్తుంది. 5 వ తరగతి చదువుతున్న రోజుల నుండే ఆమెకు ఉపాన్యాసాలు ఇవ్వడం, యాంకరింగ్ చేయడం అంటే ప్రాణం కావడంతో దానిని పాఠశాల స్థాయి నుండే అలవాటు చేసుకుంది. ఇంటర్మీడియెట్ చదువుతున్న సందర్భంలో ములుగు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఉపన్యాస, వాస్యరచన, డ్రాయింగ్ పోటీలలో ప్రథమ బహుమతి రావడంతో ఆమె ప్రతిభను గుర్తించిన అప్పటి ములుగు జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, ప్రస్తుత ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మెమొంటో ఇచ్చి సత్కరించారు. యాంకరింగ్‌తో పాటు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలైన గిట్టుబాటు ధర, సన్నరకం సాగు, సాగునీటి తిప్పలు, ఎలక్ట్రానిక్ కాంటాల పై వీడియోలు తయారు చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్‌కు చేరే విధంగా సోషల్ మీడియాలో పోస్టు చేసేది. అలాగే ప్రాణాంతకమైన కరోనా వైరస్ పై సైతం వీడియోలు తయారు చేసి, ఏ విధంగా కరోనా సోకకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చు అనే అంశాలపై సోషల్ మీడియా ద్వారా ప్రజలకు అవగాహన కల్పించింది. కాగా గత సంవత్సరం ములుగు జిల్లా కేంద్రంలో జరిగిన నరకాసుర వధలో యాంకరింగ్ చేశారు. అలాగే ఈ సంవత్సరం దసరా ఉత్సవాల్లో పాల్గొని పలువురిని ఆకట్టుకుంది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా లక్ష్మీదేవిపేట గ్రామంలో తేజస్వినితో కొబ్బరికాయ కొట్టిచ్చి గ్రామ సర్పంచ్‌తో పాటు గ్రామస్తులు గౌరవించి ప్రోత్సహిస్తారు.






## వికలాంగుడిపై దాడి హేయమైన చర్య

మంగపేట అక్టోబర్07. ప్రభాతవార్త

అధికారాన్ని అడ్డు పెట్టుకుని తాము ఏమి చేసినా చెల్లుతుందని ఒక వికలాంగుడిపై దౌర్జన్యం చేయడం హేయమైన చర్యఅని భాధ్యత గల గ్రామ సర్పంచ్ వికలంగుడిపై కాలుతో తన్నడం ఏమిటని మాల మహానాడు రాష్ట్ర ప్రచార కార్యదర్శి పల్లికొండ యాదగిరి ప్రశ్నించారు. శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సర్పంచ్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇటీవలె ఒక వికలాంగుడిపై జరిగిన దారుణ సంఘటనను మాల మహానాడు రాష్ట్ర ప్రచారకార్యదర్శి పల్లికొండ యాదగిరి ఖండించారు. ఈసందర్భంగా యాదగిరి మాట్లాడుతూ మహాబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలం పుల్పోని గ్రామంలో చోటు చేసుకున్న దారుణ ఘటన వికలాంగుడు క్రిష్ణయ్య ఉపాధిహామీ పథకంలో చేసినపనికి డబ్బులు రావాలని స్థానిక సర్పంచ్‌ని అడగ్గా కోపోద్రోక్తుడైన సర్పంచ్ బండబూతులు తిట్టి మరోపక్క అధికారులను తహాశీల్ధార్, ఎంపిడీఓను సైతం అసభ్య పధజాలంతో దూషిస్తూ క్రిష్ణను కాలుతోతన్నడం అటువంటి దురఅహంకారం కల్గిన సర్పంచ్ శ్రీనివాస్‌పై చట్ట ప్రకార ం కఠిన చర్యలు ఈసుకోవాలని ఆయన కోరారు. గ్రామ సర్పంచ్ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వరకు దేశ ప్రధాని వరకు ప్రజా స్వామ్య దేశంలో సమానమే అని అదికారం మధంతో కన్నూ మిన్నూ కన్పించకుండా కాలుతో తన్నిన సర్పంచ్‌పై చర్యలుత ఈసుకోవాలంటే అధికారం ఉందికదా అనే చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని ఇష్టానుసారంగా చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండాచూడాలని ఆయన కోరారు.

# ఈశ్వర్‌ను కలిసి ఎమ్మెల్యే చిట్ట విప్పిన అసమ్మతి నేతలు

**- పార్టీ భవిష్యత్ కోసం సమష్టి కృషి చేయాలని పిలుపు**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌పై అసమ్మతి నేతలు శుక్రవారం నాడు రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కలిసి ఎమ్మెల్యే చిట్టా విప్పారు. నియోజక వర్గంలో కానీ, మున్సిపల్ ఏరియాలో ఏకపక్ష నిర్ణయాలతో అభివృద్ధిని అడ్డుకుంటూ పార్టీ నాయకుల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకోవడం లేదని మంత్రికి అసమ్మతి నాయకులైన మున్సిపల్ కార్పొరేటర్లు వివరించారు. కార్పొరేటర్ల ఆవేదనను సామరస్యంగా విని అర్థం చేసుకొని తామందరూ టిఆర్ఎస్ పార్టీ భవిష్యత్ కోసం ఐక్యంగా కృషి చేయాలని కార్పొరేటర్లను బుజ్జగించారు. ఒక జిల్లా ఇన్‌ఛార్జిగా మంత్రిగా ఎమ్మెల్యేతో సమావేశం అయ్యి అన్ని విషయాలు చర్చించి పార్టీ నాయకులకు, సీనియర్ కార్యకర్తల అభిప్రాయాలను గౌరవించేలాగా తగిన సూచనలు, సలహాలు చేస్తామని మంత్రి చెప్పినట్లు వారు వివరించారు. ఈ ప్రాంతంలో అభివృద్ధి కుంటు పడటంతోపాటు అనేక అవినీతి ఆరోపణలున్నాయని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు వారు వివరించారు. ఆర్ఎఫ్‌సిఎల్ వివాదంతోపాటు ఇంకా అనేక ఆరోపణలు, అభియోగాలపై వారు మంత్రికి తెలిపినట్లు తెలిపారు. ఎమ్మెల్యే పద్ధతి ఇలానే కొనసాగితే పార్టీ భవిష్యత్‌కు గండి పడుతుందని, తామంతా పార్టీ భవిష్యత్ కోసమే తమ వద్దకు వచ్చి విన్నవించుకుంటున్నామని మంత్రికి తెలిపారు. దళిత బంధు కార్యక్రమాన్ని నిజంగా ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన నిరుపేదలైన దళితులకు ఇవ్వాలని తాము కోరుకుంటున్నామని వారు స్పష్టం చేశారు. తమ డివిజన్ పరిధిలో నిష్పక్ష పాతంగా ఆర్థికంగా బలహీనంగా ఉన్న వారి జాబితాను ఎమ్మెల్యేకు ఇస్తామని, సంబంధిత అధికారులతో తాను దర్యాప్తు చేయించి అసలైన ఆర్థికంగా వెనుకబడిన దళితులకు దళిత బంధు ఇచ్చి సిఎం కెసిఆర్ కలను సాకారం చేయాలని వారు మంత్రిని కోరినట్లు తెలిపారు. పార్టీలో ఉద్యమ కాలం నుంచి పని చేస్తున్న వారిని కాదని ఇటీవల వచ్చిన జంపు జలానీలకు పెద్ద పీట వేస్తున్నారని అభియోగించారు. అలాగే కార్యకర్తలు కానీ వారికి పార్టీ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారని, పార్టీకి నష్టం కలిగే చర్యలు చేస్తున్నారని వారు మంత్రికి వివరించారు. దాదాపు అరగంట సేపు మంత్రికి సవినయంగా వివరించారు. ఈ అభియోగాలపై స్పందించిన మంత్రి తప్పకుండా తమ దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైతే రాష్ట్ర పార్టీ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించి పార్టీ బలోపేతానికి తగిన కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో కార్పొరేటర్లు, తెరాసా పార్టీ నాయకులు పాతపల్లి ఎల్లయ్య, దాతు శ్రీనివాస్, కన్నూరి సతీష్ కుమార్, గణముక్కుల తిరుపతితోపాటు పలువురు కార్పొరేటర్లు, నాయకులున్నారు.

# జిల్లా ప్రెస్ భవన్‌కు స్థలం కేటాయించాలి

**- కలెక్టర్‌ను కోరిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కలెక్టరేట్‌కు సమీపంలోనే జిల్లా ప్రెస్ భవన్‌కు స్థలం చూపాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ జిల్లా కలెక్టర్ జి.రవి గుగులోతుకు సూచించారు. శుక్రవారం జగిత్యాల పట్టణంలోని ఐఎంఏ భవన్, సబ్ రిజిస్టర్ కార్యాలయం సమీపంలో నిర్మించనున్న జిల్లా గ్రంథాలయ భవనానికి భూమి పూజ కార్యక్రమానికి మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరుకాగా, సమావేశంలో పాల్గొన్న డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా ప్రెస్ భవన్‌కు స్థలం కేటాయించాలని కోరారు.ప్రెస్‌భవన్‌లో ప్రెస్ సమావేశాలు నిర్వహించడంతో పాటు కలెక్టరేట్‌లో జరిగే కాన్ఫరెన్స్‌లకు పాత్రికేయులు హాజరయ్యేలా జిల్లా కలెక్టరేట్‌కు ప్రెస్ భవన్ దగ్గరగా ఉండాలన్నారు.వారికి కొన్ని అవసరాలు ఉంటాయని,ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టరేట్‌కు సమీపంలో ఉన్న ప్రెస్‌భవన్ మాదిరిగానే జగిత్యాల జిల్లా ప్రెస్‌భవన్ కూడా స్థలం కేటాయించాలని అన్నారు.జిల్లా కలెక్టర్ స్థలం చూపితే తాను నిదులు మంజూరు చేస్తానని అన్నారు.తనతో పాటు జిల్లాకు చెందిన ప్రజాప్రతినిదులచే నిధులు కేటాయించేలా చొరవ చూపుతానని అన్నారు.జగిత్యాల జిల్లా ప్రెస్‌భవన్‌కు తాత్కాలికంగా భవనం చూపాలని జగిత్యాల ప్రెస్ క్లబ్ 2021 అధ్యక్షులు ఎన్నం కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రతినిధులు ఇటీవల రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కరీంనగర్‌లో కలిసి ఒక వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.ఈ నేపథ్యంలో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కూడా జిల్లా ప్రెస్ భవన్‌కు సానుకూలంగా స్పందించడం పట్ల జిల్లా జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సిఎం కేసీఆర్ పాలన

**- తెరాసా జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సిఎం కెసిఆర్ పాలన కొనసాగిస్తున్నారని తెరాసా జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డయాలసిస్ రోగులకు పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు. డయాలసిస్ రోగులు ఎదుర్కొంటున్న దీనావస్థను గత సంవత్సరం మార్చి 14వ తేదీన అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో మొదటిసారిగా వినిపించి, వారిని ఆర్థికంగా ఆదుకోవాలంటూ సిఎం కెసిఆర్‌కు పలుమార్లు విన్నవించానని ఎమ్మెల్యే తెలిపారు. దీంతో స్పందించిన సిఎం కెసిఆర్ ఆసరా ఫించన్ పథకంలో డయాలసిస్ రోగులను చేర్చి రూ.2016 అందించడం జరుగుతుందని అన్నారు. కెసిఆర్ పాలన దేశానికే ఓ తలమానికంగా ఉందని, దేశ ప్రజలు కెసిఆర్ పాలనను కోరుకుంటున్నారని అన్నారు. డయాలసిస్ రోగులకు ఇదో గొప్ప వరమని అన్నారు. దేశ ప్రజలు సిఎం కెసిఆర్ పాలనను కోరుకుంటున్నారని, ఆయన దేశ రాజకీయాల్లో సైతం రాణించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. కార్యక్రమంలో నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్ బాలరాజ్‌కుమార్, సర్పంచ్ ప్రవీణ్, కొల్లూరి సతీష్, ఆసుపత్రి వైద్యులు అశోక్, రాజు, నాయకులు విజయ్ కుమార్, గోలివాడ ప్రసన్నకుమార్, మోహిన్ పాషా, సతీష్, పిల్లి రమేష్, మూల విజయ్ తదితరులున్నారు.

**దేశానికే దిక్సూచిగా దళిత బంధు:** దేశానికే దిక్సూచిగా దళిత బంధు పథకం నిలుస్తుందని ఎమ్మెల్యే చందర్ అన్నారు. రామగుండం కార్పొరేషన్ 3, 9వ డివిజన్లలో మంజూరైన దళిత బంధు యూనిట్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కుమ్మరి శ్రీనివాస్, సాగంటి శంకర్, కవితా సరోజిని, నాయకులు అచ్చ వేణు, బొడ్డుపల్లి శ్రీనివాస్, నూతి తిరుపతి, మెతుకు దేవరాజ్, కుమ్మరి శారద, తోకల రమేష్, యాసర్ల తిమోతి, ధరణి పోశం తదితరులున్నారు.

# పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు

**- చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్**



**ప్రభాతవార్త, గంగాధర:** పల్లెలు దేశానికి పట్టుకొమ్మలని చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. గంగాధర మండలం మధురానగర్ నూతన గ్రామపంచాయితీ భవనాన్ని శక్రవారం ప్రారంభించి మాట్లాడారు. గ్రామాలు అభివృద్ధి చెందాలన్నదే ముఖ్యమంత్రి ఆశయమని అన్నారు దానికి అనుగుణంగా నూతన పంచాయితీలు ప్రవేశ పెట్టారని అన్నారు. పరిపాలన సౌలభ్యం కోసం గ్రామ సచీవలయాలు నూతనంగా ఏర్పాటు చేశారని అన్నారు. 16లక్షల నిధులతో ఏర్పాటు చేసిన నూతన భవనం ప్రారంభించి గ్రామ సర్పంచ్ వేముల లావణ్యను పుష్పగుచ్చం ఇచ్చి సత్కరించారు. మధురాగర్ అభివృద్ధి చేస్తానని హామి ఇచ్చారు. చౌరస్తా నుండి రెండు వరుసల రోడ్డును పూర్తి చేస్తానని అన్నారు.ఈకార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు శ్రీరాం మధూకర్,మార్కెట్ కమిటి చైర్మన్ లోకిని ఎల్లయ్య, కొండగట్టు ఆంజనేయ కమిటి డైరెక్టర్ పుల్కం నర్సయ్య,మధురానగర్ విడిసి చైర్మన్ వేముల అంజి,సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మడ్లపల్లి గంగాధర్,ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు అట్ల రాజిరెడ్డి, ప్రగామాల సర్పంచ్‌లు ఎంపిటిసిలు మహిళలు పాల్గొన్నారు.



# నిరుద్యోగులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

**నిరుద్యోగులకు గ్రంథాలయాలతో అనేక లాభాలు**

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** యువత టెక్నాలజీని వినియోగించుకొని ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న గ్రంథాలయాలను వినియోగించుకొని, ఉద్యోగాలు సాధించాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని దరూర్ క్యాంప్‌లో శుక్రవారం పియుఎఫ్ఐడిసి నిధుల నుండి కోటి రూపాయలతో నిర్మిస్తున్న నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ భూమి పూజ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ నిరుధ్యోగులు, యువత ఉద్యోగ అవకాశాలు పొందడానికి, కాంపిటేటివ్ ఉద్యోగాలలో ఉచితంగా చదువుకోవడానికి, ప్రతి జిల్లాలో, గ్రామగ్రామాలలో గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ గ్రంథాలయాలలో అనేక రకాలైన పుస్తకాలు, పేపర్‌లను అందుబాటులో ఉంచుతున్నామని, ప్రతి ఒక్కరు ఈ గ్రంథాలయాన్ని వినియోగించుకొని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే సంజయ్ కుమార్,రాష్ట్ర ఫైనాన్స్ కమీషన్ చైర్మన్ రాజేశం గౌడ్,లైబ్రరీ చైర్మన్ డా.చంద్రశేఖర్ గౌడ్,డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ జి.రవిలు మాట్లాడుతూ గ్రంథాలయాలను అనేక రకాల పుస్తకాలు ఉండటంతో పాటు, టెక్నాలజీకి అనుగుణంగా కంప్యూటర్‌లను ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని అన్నారు. ప్రభుత్వం గ్రంథాలయాలే కాకుండా రైతులకు, యువతకు,బడుగుబలహీన వర్గాలవారికి, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్నామని, వాటిని వినియోగించుకొని అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో మాధురి,కమిషనర్ గంగాధర్,కౌన్సిలర్‌లు శ్రీలత రామ్మోహన్‌రావు, పద్మావతిపవన్, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్లు, నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# సూర్య వాహనంపై స్వామి వారి ఊరేగింపు





**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** సిరిసిల్ల శ్రీలక్ష్మి వేంకటేశ్వర స్వామి బ్రహోత్స వాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం ఉదయం 8గంటలకు హోమంము 9గంటలకు సూర్యవాహనంపై మాడవీధులో ఊరేగించ్చారు. సాయంత్రం 5.30గంటలకు కాళింగమర్ధనముపై స్వామి వారి ఊరేగిచ్చారు .రాత్రి 7గంటలకు హోమం నిర్వహించారు. 8గంటలకు చంద్రవాహనంపై స్వామి వారిని విహరించారు. గోవింద నామస్మరణతో అలయ ప్రాంగణం మారుమోగింది. మంగళహారతులతో నీరాజనం పలికారు. కార్యక్రమంలో అలయ ఈవో మారుతిరావు, విఠల్ రెడ్డి, కోడం శ్రీనివాస్, సంగీతం శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఘనంగా కనకదుర్గ అమ్మవారి దీపోత్సవం

**జగిత్యాల కల్చరల్,ప్రభాతవార్త :** కననదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో అష్టలక్ష్మి దేవాలయ ఆవరణలో అమ్మవారికి పవిత్రంగా సమర్పించిన ఒడిబియ్యాన్ని భక్తులకు, మాతలకు అన్నదానం చేశారు. అనంతరం అమ్మవారికి సమర్పించిన చీరలను వేలం వేయగా భారీగా మాతలు, భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం మోతే చెరువులో దీపోత్స వం కార్యక్రమంలో వందలాది మంది మాతలు, భక్తులు భారీగా పాల్గొని దీపాలను తటకంలో విడిచి దుర్గ అమ్మవారి శరన్నవరాత్రి ఉత్స వాల ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారి నవరాత్రోత్స వాలను ఘనంగా నిర్వహించడానికి సహకరించిన దాతలకు, భవానీ దీక్ష తీసుకున్న వారికి, భవానీ మాతలకు, కార్యకర్తలకు, పత్రిక మిత్రులకు, భక్తులకు కృతజ్ఞతలు తెలుపుతూ అమ్మవారి భక్తులందరికీ వారి కుటుంబ సభ్యులకు కనకదుర్గ అమ్మవారి కృపా కటాక్షాలు కలగాలని కోరుకుంటున్నామని దుర్గ సేవా సమితి కమిటీ సభ్యులు తెలిపారు.



## మున్సిపల్ కమీషనర్ పై చర్యలకు ఆదేశించిన ఆర్టిఏ చీఫ్ ఇన్ఫర్మేషన్ కమీషనర్



**జమ్మికుంట, ప్రభాత వార్త:** ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా అకారణంగా తన ఇంటి మెట్లను మున్సి పల్ కమీషనర్ తొలగించారని జమ్మికుంట పట్టణానికి చెందిన గుర్రపు మహేంద్రనాథ్ గౌడ్ ఆర్టిఏ చీఫ్ ఇన్ఫర్మేషన్ కమీషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఆయన వెంటనే స్పందించి మున్సి పల్ కమీషనర్ పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సి పల్ కమీషనర్ మహేంద్రనాథ్ గౌడ్ ఇంటి మెట్లను ఎలాంటి నోటీస్ ఇవ్వకుండా కూల్చివేయగా ఆర్టీఏ లో మెట్లను కూల్చడానికి గల కారణాలు తెలుపాలని వివరణ కోరగా, వివరాలు ఇవ్వకుండా కూల్చివేయగా ఆర్టీఏలో మెట్లను కూల్చడానికి గల కారణాలు తెలుపాలని వివరణ కోరగా వివరాలు ఇవ్వకపోను తిరిగి మళ్ళీ ప్రస్తుతం ఉన్న మెట్లను కూలగొడతానని నోటీస్ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఉన్న మెట్లను డ్రైనేజీకి ఎలాంటి సంబంధం లేకుండా ఉన్న కూల్చడానికి ప్రయత్నాలు చేస్తున్నారని మున్సి పల్ ఉద్యోగి తన ఇంటి ముందుకు వచ్చి ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే మా ఇంటి మెట్ల ఫోటోలు తీయడం జరిగిందని, ఎందుకు ఫోటోలు తీస్తున్నారని అడగగా కమీషనర్ తీయమన్నారని, మెట్లు తొలగిస్తామని తెలిపారు. ఈ విషయాన్ని ఆర్టీఏ చీఫ్ ఇన్ఫర్మేషన్ కమీషనర్ దృష్టికి తీసుకెళ్ళగా వారు వెంటనే స్పందించి కరీంనగర్ సిపికి, జిల్లా కలెక్టర్‌కు, జమ్మికుంట మున్సి పల్ కమీషనర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు మహేంద్రనాథ్ గౌడ్ తెలిపారు.





### చట్ట ప్రకారమే చర్యలు : మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య

ఈ విషయంపై జమ్మికుంట మున్సి పల్ కమీషనర్ సమ్మయ్యను వివరణ కోరగా చట్ట ప్రకారం మేము మా పనులు చేస్తున్నామని, మాకు ఎవరు శత్రువులు కాదని, మాకు అందరూ సమానమే అని ఆయన అన్నారు. మహేంద్రనాథ్ అడిగిన సమాచారాన్ని మేము తగిన సమాధానం చెప్పామని అందులో మా నుండి ఎలాంటి పొరపాటు లేదని ఆయన అన్నారు. నోటిసులు ఇచ్చిన తర్వాత ఆయన స్పందించకపోవడం వల్ల మెట్లు కూల్చివేయడం జరిగిందని కమీషనర్ సమ్మయ్య తెలిపారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో రేకుర్తి కంటి ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేషస్పందన వచ్చింది. ఈ ఐ క్యాంపుకి 120 మంది ప్రజలు కంటి డాక్టర్లచే కంటి పరీక్షల చేసుకోగా అందులో 33 మందికి కంటి ఆపరేషన్ అవసరం అని గుర్తించగా 30మందిని రేకుర్తి ఆసుపత్రి బస్సు లో తరలించడం జరిగింది. శాస్త్ర చికిత్స లు శనివారం చేయనున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ రేకులపల్లి శశాంక తెలిపారు. లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఉచితంగా పెషెంట్‌కు అటెండర్‌కు భోజన వసతి మరియు ఆపరేషన్ లు నిర్వహించి వారిని ఆదివారం మళ్లీ కాల్వశ్రీరాంపూర్‌లో బస్సు లో దిగబెడతామని వారు తెలియజేశారు. ఈ ఐ క్యాంపులో రేకుర్తి ఆసుపత్రి సిబ్బందితో పాటు కాల్వశ్రీరాంపూర్ సర్పంచ్, ఆడకు శ్రీదేవి రాజు, లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి సెక్రటరీ లయన్ సాధుల వెంకటేశ్వర్లు, సీనియర్ లయన్ కావేటి రాజగోపాల్, లయన్ డా. అజీజ్, లయన్ మట్ట రాంరెడ్డి, లయన్ మహేందర్, లియో పాంపాటి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.





## మైన్స్ రెస్క్యూ పోటీల ఏర్పాట్ల పరిశీలన




**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** అక్టోబర్ 11, 12 తేదీల్లో నిర్వహించనున్న 51వ జోనల్ మైన్స్ రెస్క్యూ పోటీల నిర్వహణకు ఉపయోగించే జిడికె 7ఎల్ఇపి గనిని శుక్రవారం ఏరియా జిఎం ఎ.మనోహర్ అ ధికారులతో కలిసి గనిలోకి దిగి ఏర్పాట్లను పరిశీలించారు. నవంబర్‌లో జరుగనున్న ఆల్ ఇండియా స్థాయి రెస్క్యూ పోటీలను దృష్టిలో పెట్టకొని సింగరేణి మైన్స్ రెస్క్యూ టీం సభ్యుల ఎంపికకై జోనల్ స్థాయి పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీలలో భాగంగా జిడికె 7ఎల్ఇపి భూగర్భ గనిలో గ్యాలరీలు, పని స్థలాలను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. వారి వెంట వకీలుపల్లి ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, రెస్క్యూ సూపరింటెండెంట్ మాదవ రావు, గని మెనేజర్ నీలేష్ మహేంద్ర, గని మెనేజర్ తిరుపతి, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్, డివైఎస్ఎస్ఓ అఫ్సర్ పాషా, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ ఉన్నారు.

## సానిటరీ హార్డ్వేర్ షాప్‌ను ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణ 28వ వార్డుకు చెందిన బొల్లారపు శిరీషకు దళితబంధు పథకం ద్వారా మంజూరైన సానిటరీ హార్డ్వేర్ షాప్‌ను ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్, కౌన్సి లర్‌లు పంబాల రామ్‌కుమార్, పద్మావతిపవన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైబర్ నేరం జరిగిందా వెంటనే 1930కి కాల్ చేయండి

**- అప్రమత్తత, అవగాహన కల్పించిన ఎస్సై దాససుధాకర్**

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** ప్రస్తుత తరుణంలో సైబర్ నేరగాళ్ళు వినూత్న రీతిలో సామాన్యులను బురిడీ కొట్టిస్తూ, మోసాలు చేస్తూ వేలాది రూపాయలు దండుకుంటున్నారు. ఫలితంగా బాధితులు లబోదిబో అంటున్నారు. నష్టపోయిన బాధితులు, భవిష్యత్‌లో ఇతరులెవరు నష్ట పోకుండా అర్పమత్తంగా ఉంచాలనే ఉద్దేశ్యంతో చిగురుమామిడి పోలీస్ శాఖ ఎస్సై దాస సుధాకర్ ఆధ్వర్యంలో గురువారం రోజున సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులతో చాటింగ్, అపరిచిత వ్యక్తులకు గూగుల్, ఫోన్ పే వంటి ఆప్‌ల నుండి డబ్బులు పంపించడం చేయవద్దని, అశ్లీలం ఉన్న సైట్ల జోలికి పోవద్దని, వాటిని వెంటనే డిలీట్ చేయాలని, బ్యాంక్ అధికారులమని, క్రెడిట్ కార్డుకు మీరు ఎలిజిబుల్ అయ్యారని వచ్చే ఫోన్ కాల్స్‌కు రెస్పాండ్ ఇవ్వవద్దని, అనవసరమైన యాప్స్‌ను డవున్‌లోడ్ చేయవద్దని, ముఖ్యంగా ఓటీపీలను ఎవరితో గాని షేర్ చేసుకోవద్దని సూచనలు చేశారు. ఒక్కసారి సైబర్ నేరగాళ్ళ చేతిలో మోసపోయామంటే తిరిగి మళ్ళీ మోసం చేసే విధంగా ఎక్కువగా ప్రయత్నాలు చేస్తారు కాబట్టి ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని ఎస్సై సుధాకర్ కోరుతున్నారు. ఈ సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ తిరుపతి గౌడ్, కానిస్టేబుళ్ళు మరళీధర్, రాజశేఖర్, ఆలీ, ఇందుర్తి ఉపసర్పంచ్ తోట సతీష్, వార్డు సభ్యులు విష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైనవారికి ప్రభుత్వం ఫించన్లు మంజూరు చేయాలి

**- మండల వైస్ ఎంపీపి యల్లి మల్లయ్య గౌడ్**

*మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 07, (ప్రభాతవార్త):*

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఫించన్లు మంజూరు చేయాలని మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్షులు యల్లి మల్లయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని అమనగల్ గ్రామంతో పాటు బలరాం తండా గ్రామ పంచాయితీలో జెడ్పీటీసీ లునావత్ ప్రియాంకతో కలిసి నూతనంగా



మంజూరైన ఫించను కార్డులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు 57 సంແలు నిండిన వారికి వృద్ధాప్య ఫించను ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు పూర్తి స్థాయి లో అమలు చేయకుండా నామమాత్రంగానే మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అనేకమంది అర్హులైన లబ్ధిదారులు ఫించన్ల మంజూరు కొరకు అధికారుల చుట్టూ తిరుగుతున్నారని ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం వీడి ఫించన్లు మంజూరు చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పూజారి మంగమ్మ, ఇస్లావత్ నీలవేణి, పంచాయితీ కార్యదర్శులు ఉపేందర్, నరేష్, ఉపసర్పంచ్ అనిల్, వార్డు సభ్యులు శోభ, దస్రు, దామోదర్, ఐలయ్య, శ్రీను, పూజారి వెంకన్న, హరి, పాల్గొన్నారు.

# కృష్ణయ్య మృతి పార్టీకి తీరని లోటు

**- సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ్ సారథి**

*మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 07, (ప్రభాతవార్త):*

అమరజీవి ధర్మన్న కాలనీ మాజీ సహాయ కార్యదర్శి బోళ్ల కృష్ణయ్య మృతి చెందడం బాధాకరమని ఆయన మృతి పార్టీకి తీరని లోటని సిపిఐ



జిల్లా కార్యదర్శి విజయ్ సారథి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ధర్మన్న కాలనీలో మృతి చెందిన కృష్ణయ్య మృతదేహానికి పార్టీ నాయకులతో కలిసి పార్టీ జెండాను కప్పి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కృష్ణయ్య ధర్మన్న కాలనీ కార్యదర్శిగా సిపిఐ పట్టణ కార్యవర్గ సభ్యునిగా పనిచేసి ప్రజాసమస్యలపై ఉద్యమాలలో చురుకైన పాత్ర పోషించాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి. అజయ్, పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్, రేశపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిళ్ల సామలక్ష్మి, ఎండీ ఫాతిమా, రవీందర్, మంద శంకర్, తండ శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

# పశువులు వింత వ్యాధితో బెంబేలెత్తుతున్న రైతులు

*మరిపెడ, అక్టోబర్ 07, (ప్రభాతవార్త):*

మండలంలోని వీరారం గ్రామంలోని రైతులు దుస్స చిన్నలాలు, దుస్స పెద్ద నర్సయ్య, బొల్లం చిన్న నర్సయ్యకు చెందిన పశువులకు వింత వ్యాధి సోకింది. పశువులు సరైన నీరు, మేత మేయకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పశువుల శరీరంపై దద్దులు వచ్చి భరించలేకపోతున్నాయని రైతులు వాపోతున్నారు. పశువైద్యాధికారులను సంప్రదించడంతో వారు పశువులను ఆసుపత్రికి తీసుకురమ్మనడంతో అది సాధ్యం కాదని ఆవేదన వ్యక్తం చేస్తున్న ఆనరు. ఇప్పటికైన పశువైద్యాధికారులు స్పందించి మా గ్రామానికి చేరుకొని పశువులను పూర్తి స్థాయిలో పరీక్షించి వైద్యం సకాలంలో అందించి పశువులను ఈ వింత వ్యాధి నుండి రక్షించాలని గ్రామ రైతులు కోరుతున్నారు.



# పద్మ కుటుంబానికి న్యాయం చేయాలి

**- కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్న లచ్చయ్య**

*మరిపెడ, అక్టోబర్ 07, (ప్రభాతవార్త):*

నాగవెల్లి పద్మ కుటుంబానికి న్యాయం చేయాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్న లచ్చయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం



మండలంలోని ఎడ్జర్ల గ్రామంలోని నాగవెల్లి పద్మ కుటుంబాన్ని కెవిపిఎస్ నాయకులు, ఐద్వా సంఘం నాయకులు సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ సద్దుల బతుకమ్మ రోజున పద్మకు బహుమతులు ఇవ్వమని అడిగినందుకు స్థానికులు బిసి మహిళ (మంగళి కులం) అని చూడకుండా చెప్పులతో దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. మహిళల పట్ల అసభ్యకరంగా మాట్లాడడం, హేళన చేయడం సరికాదన్నారు. దాడి చేసిన వారిని గుర్తించి సమగ్రమైన పూర్తి విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. లేనిపక్షంలో సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కె. ఉప్పలయ్య, రాంబాబు, గోపి మధుసుధన్, రమేష్, రంజిత్, పాల్గొన్నారు.

# డోర్నకల్‌లో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తాం

**- వస్రాంతండాలో భారీ చేరికలు**

**- టిపిసిసి సభ్యులు మాలోత్ నెహ్రూనాయక్**

*కురవి, అక్టోబర్ 07, (ప్రభాతవార్త):*

డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కంచుకోటను కాపాడుకుంటూ పూర్వ వైభవం తీసుకువస్తామని టిపిసిసి సభ్యులు మాలోత్



నెహ్రూనాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని తాళ్ల సంకీస గ్రామ శివారు వస్రాం తండలో అధికార పార్టీకి చెందిన కార్యకర్తలు సుమారు 20 కుటుంబాలు పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరేందుకు అనేకమంది నాయకులు, కార్యకర్తలు మొగ్గుచూపుతున్నారని, త్వరలో మరిన్ని చేరికలు చేరే అవకాశముందన్నారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరికి న్యాయం జరగలేదని ప్రతి కుటుంబానికి న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వద్దుల మహేందర్ రెడ్డి, శ్యామల శ్రీనివాస్, కర్ణావత్ గాంధీ, ఆంగోతు బాలకృష్ణ, శ్రీనివాస్, వెంకన్న, గుగులోతు నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# బిందేతీర్థంతో వైభవంగా శ్రీవెంకటేశ్వరస్వామికి తిరుమంజన సేవ

*గార్ల, అక్టోబర్7 (ప్రభాతవార్త):*

వేదపండితుల వేదమంత్రాలు, సన్నాయి మేళతాళాల నడుమ స్థానిక పాఖాల యేటి గంగాజలం బిందెద్వారా తెచ్చిన తీర్థాన్ని శ్రీవెంకటేశ్వరస్వామికి అభిషేకం (తిరుమంజనసేవ) చేసి పెండ్లికుమారునిగా వైభవంగా ముస్తాబు చేశారు. తిరుమల తిరుపతి నుండి స్వయానా వెంకటేశ్వరస్వామి వేటమార్గాన వచ్చి మండల పరిధి మర్రిగూడెం గ్రామసమీపాన కొలువున్న భక్తులకు కొంగుబంగారంగా వెలిసిన శ్రీవేట వెంకటేశ్వరస్వామి నేటి శనివారం నుండి ప్రారంభం కానున్న బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆనవాయితీగా శుక్రవారం స్వామివారికి బిందె తీర్థం తీసుకరావడం జరిగింది. ప్రతియేటా ఆయనవాయితీగా జరుగుతున్న ఈకార్యక్రమంలో దేవాదాయ ధర్మదాయశాఖ జిల్లా కార్యనిర్వహణ అధికారిణి నందనం కవిత, ఆలయ కమిటి చైర్మన్ బాణోత్ అమర్‌చంద్, కమిటి సభ్యులు, మేజర్‌పంచాయితీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, అర్చకులతో కలిసి సన్నాయి, మేళతాళాలతో పాఖాలయేటిని చేరుకున్నారు. ఈసందర్భంగా వేదపండితులు వేదమంత్రాలు ఉచ్ఛారణతో ప్రత్యేక పూజలు నిర్వహించి గంగాజలాన్ని బిందెతీర్థంగా తీసుకొని ప్రధాన పురవీధుల గుండా ప్రదర్శించుకుంటు స్వామివారి ఆలయాన్ని చేరుకున్నారు. ఆలయంలో సన్నాయి, మేళతాళాలు నడుమ వేదపండితులు వేదమంత్రాల ఉచ్ఛరిస్తు స్వామి వారిని బిందేతీర్థంతో అభిషేకం చేశారు. పట్టువస్త్రాలు సమర్పించి, పూలమాలలతో వైభవంగా అలంకరించి పెండ్లికుమారునిగా ముస్తాబు చేశారు. మర్రిగూడెం స్వామివారి ఆలయ కల్యాణమండపంలో 9న ఆదివారం భూదేవి, శ్రీదేవిలతో కన్నుల పండువగా నిర్వహించనున్న కళ్యాణ మహోత్సవానికి శనివారం సాయంత్రం స్థానిక ఆలయం నుండి మేళతాళాలతో ప్రత్యేక రథంపై బయలు దేరనున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటి ప్రధాన కార్యదర్శి మాళోత్ రమేష్, పుల్లఖండం రమేష్‌బాబు, శ్రీనివాసగుప్తా, పానుగంటి రాధాకృష్ణ, రామారావు, తిరుమల తిరుపతి దేవస్థాన ప్రచార కమిటి సభ్యులు మాళోత్ రాములునాయక్, వంశపారంపర్య అర్చకులు యాదగిరిస్వామి, రామస్వామి, శ్రీధర్‌స్వామి, రామస్వామి, కాందూరి లక్ష్మీనారాయణ చారీలు, భక్తులు, తదితరులున్నారు.





# కొనసాగుతున్న జీవిత భీమా సిబ్బంది సమ్మె

*మహబూబాబాద్, అక్టోబర్ 07, (ప్రభాతవార్త):*

గత కొన్ని రోజులుగా జీవిత భీమా సంస్థలో (ఎల్ఐసి) పనిచేస్తున్న సిబ్బందుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం పరిష్కారం చేయాలని కోరుతూ సమ్మెకు దిగారు. దీంతో శుక్రవారం జిల్లా కేంద్రంలోని జీవిత భీమా సంస్థ కార్యాలయంలో ప్రతి శుక్రవారం చేపట్టే నిరసన కార్యక్రమంలో భాగంగా ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వరంగల్ డివిజన్ లియాఫీ ట్రెజరర్ బెల్లంకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ పాలసీదారులు సంస్థలో పనిచేస్తున్న ఏజెంట్ల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఇప్పటికైనా జీవిత భీమా సంస్థపై ప్రజలకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాపాడాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ సందర్భంగా సంస్థ సీనియర్ నాయకులు యర్రం శ్రీరాములు మాట్లాడుతూ పాలసీదారులపై జిఎస్టీ రద్దు చేయాలని, 5 సంແలు లాప్స్ అయిన పాలసీలను పునరుద్ధరించాలని, ఏజెంట్ల గ్రాట్యుటీ పెంచాలని పోస్టర్ల ప్రింట్ విధానం



రద్దు చేసి సంస్థ కార్యాలయంలోనే ప్రింట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె. మదార్, వెంకన్న, సత్యనారాయణ, రబ్బాని, ఖలీం, మల్లయ్య, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి వైభవంగా ప్రారంభం కానున్న

# శ్రీవేట వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

### -కోరుకున్న భక్తులకు కొంగుబంగారంగా వాసికెక్కిన వెంకటేశ్వరుడు

### -భక్తులు జంతుబలిచ్చి మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీ

### -దేవాదాయశాఖ ఆధ్వర్యంలో జరిగే మొదటి బ్రహ్మోత్సవాలు

### -8నుండి ప్రారంభమై 14వరకు వారం రోజుల పాటు వైభవంగా జరుగనున్న బ్రహ్మోత్సవాలు

*గార్ల, అక్టోబర్7 ప్రభాతవార్త:*

రాష్ట్ర నలుమూలల నుండి కోరుకున్న భక్తులకు కొంగు బంగారంగా వాసికెక్కిన గార్ల శ్రీవేటవెంకటేశ్వరస్వామికి ఈనెల 8వతేదీ నుండి 14వతేదీ వరకు వారం రోజులపాటు స్వామివారి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించుటకు జిల్లా దేవాదాయ ధర్మదామశాఖ కార్యనిర్వహణ అధికారిణి నందనం కవిత, ఆలయకమిటీ సన్నాహాలు చేశారు. గార్ల పట్టణానికి మూడు కిలోమీటర్ల దూరంలోని మర్రిగూడెం సమీపంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేటవెంకటేశ్వరస్వామికి ప్రతిఏటా అశ్వీయుజ మాసంలో వారంరోజుల పాటు బ్రహ్మోత్సవాలు ఎంతో అట్టహసంగా జరుపడం ఆనవాయితీగా వస్తోంది. ఆలయంతోపాటు కళ్యాణమండపం, ఆలయ ప్రాంగణం, ప్రక్కనే వెలసిన శివాలయం, అంతా రంగు రంగులతో అలంకరించారు.

స్వామివారి పురాణ చరిత్ర తెలుసుకుందాం:

స్వామివారి చరిత్ర వివరాల ప్రకారం.... తిరుమల తిరుపతి శ్రీవేంకటేశ్వరస్వామి స్వయంగా వేటకోసం ఈప్రాంతానికి విచ్చేసి అవతరించినట్లుగా పూర్వీకులు చెబుతుంటారు. నాడు స్వామి వేటకోసం వచ్చి చేతబూనిన ఆరు అడుగుల కత్తిని ఆలయానికి అభిముఖంగా ప్రతిష్టించబడి ఇక్కడే భక్తులు మేకలు, కోళ్ళు గొర్రెలను బలిచ్చి మొక్కులు తీర్చుకుంటారు. జిల్లాప్రాంత మంతా ప్రసిద్ది గాంచిన శ్రీవెంకటేశ్వరస్వామి నేడు రాష్ట్రనలుమూలలా నుండి భక్తులు వస్తు కోరిన కోర్కెలు తీరినందుకు మొక్కులు తీర్చుకుని జాతర చేస్తున్నారు. కాకతీయుల కళానైపుణ్యంతో ఆపూర్వమైన దేవాలయాన్ని నిర్మించారు. సుందర మూర్తులైన శ్రీవెంక టేశ్వరస్వామితోపాటు శ్రీదేవి, భూదేవి ఉత్సవ విగ్రహాలు భూపాల్ పట్టణం లోని ఒంటి మీసం తోటలో లభ్యంకాగా అక్కడ నుండి పోరుగు మండలమైన డోర్నకల్ సమీపం లోని అమ్మపాలెం గ్రామానికి చెందిన మల్లం గోపయ్య, మల్లంనరసయ్య లు గార్లకు తరలించి ఇక్కడ ప్రతిష్టించారు. నాటి నుండి నేటి వరకు వంశపార్యంగా అదే కుటుంబానికి చెందిన వారు స్వామి వారి కళ్యాణానికి తలంబ్రాలు తీసుకొని వస్తారు. అంతేకాకుండా కళ్యాణం అనంతరం స్వామి వారు అమ్మపాలెం గ్రామంలోనే మూడు రోజులు గడుపుతాడు అందుకే అమ్మపాలెం గ్రామ అల్లుడుగా స్వామి వారిని చెప్పుకుంటారు. అంతేగాక ఈదేవాలయం ప్రాంగణంలో శివాలయం సహితం వెలసింది. శివకేశవులు వెలసిన పుణ్యక్షేత్రంగా తీరునాళ్ళ ఉత్సవాలను సంబరంగా జరుపుతారు. అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడిగా ఆపదమొక్కులు తీర్చె గార్ల వేట వెంకటేశ్వరుడి చరిత్ర ప్రసిద్ది గాంచింది.

5వందల సంవత్సరాలకు పూర్వం ఈ ప్రాంతానికి చెందిన రామాయణం వంశానికి చెందిన వెంగళయ్య అనే చాత్తాద వైష్ణవుడు వెంకటేశ్వరస్వామి భక్తుడు కావడం నిత్యం స్వామివారిని స్మరించుకు ంటు ఉండేవాడని, వేటమార్గాన వచ్చిన స్వామి ఆయన భక్తిభావానికి మెచ్చి రాత్రిపూట కలలోకి వచ్చి ఇక్కడ తనకొక ఆలయాన్ని నిర్మించి నిత్యధూపదీప నైవేద్యాలతో ఆరాధించాలని ఆజ్ఞాపించాడు. ఈవిషయమై వెంగళయ్య గార్లకు చేరుకొని గ్రామపెద్దకు తెలుపగా పకపక నవ్వి నీకు స్వామి వారు కలలో కనబడి దర్శనమిచ్చి ఆలయం నిర్మించమని చెప్పాడాని అవహేళన చేశాడని, మరుసటి రోజు ఆగ్రామ పెద్దకు స్వామివారు కలలో కనిపించి నాభక్తుడు వెంగళయ్యను అవమానిస్తావని వెండి బెత్తంతో గట్టిగా వీపుపై బాది నీకు ఇదే శిక్షని మాయమవుతాడు. తెల్లవారు జామునే గ్రామపెద్ద వెంగళయ్య కలసి విషయాన్ని తెలిపి మర్రిగూడెం వైపుగా ఇద్దరు బయలు దేరి నడుస్తుండగా మార్గ మద్యలో ఓశిలపై గోవు పాదం అచ్చు ప్రత్యక్షం కాగా అంతలోనే ఒక మహావెలుగులు చిమ్మి బండరాయి పగిలి స్వామివారి ప్రతిరూపం వెలుగులతో మెరిసి జువ్విచెట్టు దగ్గర శిలాగా మారి అవతరించినట్లు పురాణం తెలుపుతుంది.

క్రీ.శ.1529 లో గ్రామపెద్దలు కలిసి దేవాలయాన్ని నిర్మించినట్లుగా చారిత్రక ఆధారల ద్వార తెలుస్తోంది. శివకేశవులు కొలువైన మర్రిగూడెం వెంకటేశ్వరస్వామి దేవాలయంలో తిరుపతి బ్రహ్మోత్సవాలు అనంతరం ఇక్కడ ఉత్సవాలను సంప్రదాయంగా వైభవ ంగా నిర్వహిస్తారు.

**బ్రహ్మోత్సవాలలో స్వామివారికి జరిపే నిత్యపూజా కార్యక్రమాలు:**

ఈనెల 8వతేది శనివారం సాయంత్రం4గం.లకు ఉత్సవ మూర్తులు గార్లనుండి మేళతాళాలు, సన్నాయివాయిద్యాల నడుమ అలంకరించిన ప్రత్యేక రథంపై స్వామివారు మర్రిగూడెంకు బయలుదరుతారు. రాత్రి గం.8లకు విష్వక్సేన ఆరాధన, అంకురార్పణ, వాసుదేవ పుణ్యాహవాచనం, ఋత్విగరణం, అగ్నిప్రతిష్ట, యాగశాల ప్రవేశంతో బ్రహ్మోత్సవాలను ఘనంగా ప్రారంభమవుతాయి. 09వతేది ఆదివారం ఉ.గం. 8.05ని.లకు కలశ తీర్థం, 11గం.లకు ద్వజారోహణము, గరుడముద్ద. మద్యాహ్నం గం.1 నుండి సాయంత్రం 3గం.లవరకు స్వామివారికి గరుడసేవలు నిర్వహించబడును. సాయంత్రం గం.4.05లకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి తిరుకళ్యాణోత్సవము. అనాదిగా అమ్మపాలెం వాస్తవ్యులు మల్లం వారి వంశీకులు మల్లం వెంకటనారాయణ దంపతులు పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించుచున్నారు. 10వతేది సోమవారం ఉ.గం. 8లకు నిత్యహవన, బలిహారణములు, రాత్రి గం.8.05లకు హనుమంతవాహన సేవ. 11వతేది మంగళవారం ఉ.గం. 8లకు నిత్యహవన, బలిహారణము, రాత్రి గం.8.05లకు సదస్యం, గరుడవాహన సేవ, 12వతేది బుధవారం ఉ.గం 8లకు నిత్యహవన, బలిహరణములు, మద్యాహ్నం గం.1ల నుండిసాయంత్రం గం3ల వరకు స్వామివారి గరుఢసేవ తీయబడును. సాయంత్రం గం.4.05లకు తెప్పోత్సవం, రాత్రి గం.8.05లకు హంసవాహన సేవ, 13వతేది గురువారం ఉదయం గం.8లకు, నిత్యహవన, బలిహరణము, సాయంత్రం గం.5.05లకు పార్వేట, ఆశ్వవాహన సేవ, రాత్రిగం.8.05లకు పూర్ణాహూతి, 14వతేది శుక్రవారం ఉదయం గం.8.05లకు దోపోత్సవం, 10గంటలకు శ్రీచక్రస్నానం, రాత్రి గం.7లకు నాగబలి, శ్రీపుష్పయాగం, ద్వాదశారాధనలు, ద్వాదశసేవలు, ద్వజాఅవరోహణం, మూకబలి తదితర నిత్యకార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు వైభవంగా ముగుస్తాయి. 15వతేదీ శనివారం సాయంత్రం 4గం.లకు ఉత్సవమూర్తులు గార్లకు తిరుగు ప్రయాణం జరుగును. ఈ ఉత్సవాలకు ఈయేడాది సన్నాహాలు పూర్తి చేశామని జిల్లా దేవాదాయ దర్మదాయ శాఖ కార్యనిర్వహణాధికారిని నందనం కవిత, ఆలయ కమిటి చైర్మన్ బాణోత్ అమర్‌చంద్, ఉపాద్యక్షులు బూడిదరాణి, ప్రధానకార్యదర్శి మాళోత్ రమేష్, కార్యవర్గసభ్యులు మేకల వెంకటేశ్వర్లు, మల్లం పరీక్షన్ నరేందర్ తెలిపారు. ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల, నలుమూలల నుండే గాక వరంగల్, నల్గొండ, హైదరాబాద్ ఇతర జిల్లాలకు చెందిన వందలాది మంది భక్తులు ఈబ్రహ్మోత్సవాలకు తరలివస్తారు. ఖమ్మం నుండి లింగాల, పొన్నేకల్లు, పుల్లూరు, వయా మర్రిగూడెం మీదుగా గార్లకు బస్సు సౌకర్యం కలదని, గార్ల నుండి మర్రిగూడెం దేవాలయం వరకు ఆటో వాహన సౌకర్యం కలదు. భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను ఆలయ కమిటీ పర్యవేక్షిస్తుందని, భక్తులు మాస్కులు తప్పని సరిగా ధరించి ఈ బ్రహ్మోత్సవాలలో పాల్గొని కోరిన కోర్కెలు తీరిన మొక్కులను తీర్చుకొని గార్ల వేటవెంకటేశ్వరస్వామి కృపకు పాప్తులు కాగలరని దేవాదాయశాఖ కోరారు.





## బడుగు జీవుల ఆశాజ్యోతి ఎస్ఆర్ శంకరన్

*మహబూబాబాద్, అక్టోబర్ 07, ప్రభాతవార్త:*

అట్టడుగు వర్గాల అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన ఐఏఎస్ అధికారి ఎస్ఆర్ శంకరన్ అని గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారి ఎర్రయ్య అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో ఐఏఎస్ అధికారి శంకరన్ 12వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల వద్దకు పాలన అంటే ఎలా ఉంటుందో ఆచరణలో చేసి చూపించిన గొప్ప వ్యక్తి అని తమిళనాడు రాష్ట్రంలో జన్మించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వివిధ శాఖలలో పనిచేస్తూ ఎంతోమంది అధికారులకు ఆదర్శంగా పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం ఆలోచన చేయడమే కాకుండా ప్రభుత్వ పథకాలు వారికి అందేవిధంగా చూసిన వ్యక్తి శంకరన్ అని అన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి ఆశయ సాధన కోసం బాధ్యతగా ముందుగా సాగాలని అంతేకాకుండా దళిత ఆదివాసి సంక్షేమాభివృద్ధికి ఏ రకమైన నిర్ణయాలు తీసుకొని అమలుచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు నాగసాగర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 75రోజులుగా కొనసాగుతున్న విఆర్ఏల సమ్మెదీక్ష

*గార్ల, అక్టోబర్7 ప్రభాతవార్త:*

నిరాశ చెందకుండా అంకుటిత దీక్షతో సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తు విఆర్ఏలు చేపట్టిన సమ్మెదీక్ష శుక్రవారానికి 75రోజులకు చేరుకుందని, ఇప్పటికి ప్రభుత్వం చలించకపోవడం విడ్డూరంగా ఉందని సిఐటియు జిల్లా నాయకులు ఎం.గిరిప్రసాద్, గిరిజన సంఘం జిల్లా నాయకులు భూక్య హరినాయక్ అన్నారు. శుక్రవారం సంఘాల ఆద్వర్యంలో దీక్షశిభిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపి దీక్షలో కూర్చోన్నారు. పట్టువీడని విక్రమార్కుడిలా పట్టుదలతో ఐక్యంగా దీక్షకొనసాగించడం పట్ల విఆర్ఏలు ఏలాంటి సమస్యలను ఎదుర్కోంటున్నారో అర్థం అవుతుందని, కాని ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా కూడ లేకపోవడం విఆర్ఏల పట్ల ప్రభుత్వానికి ఏమాత్రం ప్రేమ ఉందో అర్థం చేసుకోవాలన్నారు. అర్హత ప్రకారం పదోన్నతులు కల్పించాలని, నాలుగో తరగతి ఉద్యోగులగా గుర్తించాలని, పేస్కేల్‌ను అమలు చేయాలని, కెసిఆర్ విఆర్ఏలకు ఇచ్చిన హామీలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో విఆర్ఏల సంఘం నాయకులు వెంకన్న, వీరన్న, వెంగళరావు, మౌనిక, కాంతమ్మ, సులోచన, నాగరాజు, శ్రీను, తదితరులున్నారు.

## ఆకృత్యా చేష్టలు చేసిన వ్యక్తిని ఆరెస్ట్ చేయాలని

### తహసీల్దార్‌కు, ఎస్సైకి విహెచ్‌పి ఫిర్యాదు

*మల్లాపూర్ - ప్రభాతవార్త :*

విజయదశమిని పురష్కరించుకుని ఇటీవల మండల కేంద్రంలో మహిషాసూరమర్ధిని కార్యక్రమం నిర్వహిస్తుండగా మరోక మతానికి చెందిన వ్యక్తి మహిసాసురమర్ధిని చేయడం హిందువుల మనోభావాలు దెబ్బతీయడమేనని ఇట్టి ఆకృత్యా చేష్టలకు పాల్పడిన వ్యక్తిని ఆరెస్ట్ చేయాలని, సహకరించిన వ్యక్తులను, ప్రోత్సాహించిన పాస్టర్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ మల్లాపూర్ తహసీల్దార్ రవీంధర్, ఎస్సై నవీన్‌కుమార్‌లకు విశ్వహిందూ పరిషత్ మండలాధ్యక్షుడు కైనా నాగేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఫిర్యాదు పత్రం అందజేశారు. ఇట్టి విషయమై ఈనెల 9న ఆదివారం శాంతియుతంగా మల్లాపూర్ బంద్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఇట్టి బంద్‌లో వ్యాపారస్థులు, యాజమాన్యులు స్వచ్చందంగా పాల్గొని విజయవంతం చేయాలని విహెచ్‌పి సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పి మండల ఉపాధ్యక్షుడు నవీన్, భజరంగ్‌దళ మండల కన్వీనర్ బండి జైపాల్, విహెచ్‌పి గ్రామాధ్యక్షుడు లక్ష్మారెడ్డి, కార్యదర్శి భూమరెడ్డి, ఉపాధ్యక్షుడు మణికంఠ, గ్రామ కన్వీనర్ లక్ష్మిరాజం, రాకేష్, రాజేంధర్,మధు, పాల్గొన్నారు.



ఆదిలాబాద్ వార్త

# వన్యప్రాణుల సంరక్షణను ప్రతిఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి

**- డీఎఫ్ఓ ధినేష్‌కుమార్**

ఆసిఫాబాద్,ప్రభాతవార్త

వన్యప్రాణుల సంరక్షణను ప్రతీ ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని జిల్లా అటవీశాఖ అధికారి ధినేష్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఆజాదికా అమృత్ మహోత్సవ్‌ను పురస్కరించుకొని వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాల్లో భాగంగా ఆసిఫాబాద్ డివిజన్‌లోని సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎఫ్ఓ మాట్లాడుతూ వన్యప్రాణుల సంరక్షణతో పాటు అడవుల సంరక్షణను బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. అడవుల సంరక్షణతో వాతావరణ సమతూల్యత సాధ్యమవుతుందని తెలిపారు. కేవలం అటవీ అధికారులతో మాత్రమే ఈ సంరక్షణ సాధ్యం కాదని దీనిలో ప్రజలందరూ భాగస్వాములైతేనే సాధ్యమన్నారు. జిల్లాలో అటవీ ప్రాంతం సంరక్షించడంతో పాటు వన్యప్రాణులను సైతం రక్షించాలని సూచించారు. ప్రజలతో మమేకమై పనిచేసినప్పుడు అటవీ సంరక్షణ సాధ్యమవుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అటవీ సంరక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని భవిష్యత్‌లో అటవీ సంరక్షణ కోసం వేగులను ఏర్పాటు చేసే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ అప్పల కొండ, డీఆర్ఓ యోగేశ్, ప్రవీణ్‌కుమార్,సరోజారాణితో పాటు సెక్షన్, బీట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





జడ్పిచైర్మన్‌ను ఆహ్వానిస్తున్న టీయూడబ్ల్యుజేహెచ్ నాయకులు

## నేడు టీయూడబ్ల్యుజేహెచ్(143) ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ఆసిఫాబాద్,ప్రభాతవార్త

వాంకిడి మండలం టీయూడబ్ల్యుజేహెచ్(143) ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆశాఖ మండల అధ్యక్షుడు దిలిప్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జడ్పిచైర్మన్ కోవలక్ష్మి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి రక్తదాన శిబిరానికి హాజరు కావాలని ఆహ్వానించారు. శనివారం వాంకిడి మండల కేంద్రంలో నిర్వహించే ఈ రక్తదాన శిబిరానికి దాతలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యుజేహెచ్/143 నాయకులు రహిద్ పాషా, సభ్యులు షఫిక్, రాంబాబు, చేతన్ శర్మ,మినేష్, రవి, రాకేష్,శివశంకర్, తిరుపతి, రాకేష్, తదితరులు ఉన్నారు.

## నిరుపేదలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం

జైనూర్,ప్రభాతవార్త

నిరుపేదలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని దుబ్బగూడ సర్పంచ్ మడావి భీంరావు అన్నారు. శుక్రవారం మండలంలోని దుబ్బగూడాలో నూతనంగా మంజూరు అయినా ఆసరా పంఛన్ 57 మంది లబ్దిదారులకు పింఛన్ పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో 60 ఏండ్లు నిండిన నిరుపేదలకు ఆసరా పింఛన్ ఇచ్చారని, కాని ప్రభుత్వం 57 ఏండ్లు నిండిన వారికి పింఛన్ అందించేందుకు చర్యలు తీసుకుందన్నారు. ఇందులో భాగంగా గ్రామ పంచాయతీ నుండి 57 మంది లబ్దిదారులకు నూతనంగా పింఛన్ మంజూరు అయినట్లు తెలిపారు. మొదటి నెల పింఛన్‌ను లబ్దిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో బీపీఎం సల్లెరావు, గ్రామస్థులు ఉన్నారు.



## కాపరి మృతదేహం లభ్యం

చింతలమానేపల్లి,ప్రభాతవార్త

మండలంలోని బాబాసాగర్ అర్కగూడ ప్రాజెక్టులో బాబాసాగర్ గ్రామానికి చెందిన పిప్పిరె బాబురావు (48) అనే పశువుల కాపరి గల్లంతైన విషయం తెలిసిందే. శుక్రవారం మృతదేహం లభ్యమైనట్లు ఎస్ఐ విజయ్ తెలిపారు.



ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం ఉదయం గేదులను మేపేందుకు ప్రాజెక్టు వద్దకు వెళ్లి గేదెలను దాటించే క్రమంలో గేదు తోకను పట్టుకుని దాడే క్రమంలో ఒక్కసారిగా నీట మునగడంతో మృతిచెందాదని, శుక్రవారం గజ ఈతగాళ్ల సహాయంతో మృతదేహాన్ని బయటకు తీయించినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడి భార్య లలిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కుమ్రం భీం వర్ధంతి వేడుకలకు కేటిఆర్‌ను ఘనంగా స్వాగతించాలి

**- ఎంపీపీ మోతిరాం**

కెరమెరి,ప్రభాతవార్త

కుమ్రం భీం వర్ధంతి వేడుకలకు కేటిఆర్‌ను ఘనంగా స్వాగతించాలి ఎంపీపీ పెందూర్ మోతిరాం అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం ఆదివాసి ముద్దుబిడ్డలు కుమ్రం భీం, కుమ్రం సూరు వర్ధంతి వేడుకలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మండల స్థాయి ప్రజా ప్రతినిదులు హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసి ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తెచ్చి ఆదివాసి నాయకుడి వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించి ఆ రోజు సెలవు కూడా ప్రకటించడం యావత్ ఆదివాసిలకు గర్వదగ్గ విషయమన్నారు. ప్రతీ సంవత్సరం జోడేఘాట్ వద్ద కుమ్రం భీం వర్ధంతిని ఘనంగా నిర్వహించుకుంటామని ఈ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహించుకుని ఆదివాసిల ఐక్యతను చాటుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ఆదివాసి సమాజ పెద్దలు, వివిధ రాజకీయ నాయకులు, విద్యార్థి సంఘాలు, ఆదివాసి కళాకారులు, యువకులు, మహిళా సంఘాలు, గుస్సాడి బృందం తదితరులు భారీగా పాల్గొని వర్ధంతి వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లింగాపూర్ ఎంపీపీ సవిత ప్రేమ్, కెరమెరి సర్పంచ్ సంఘం అధ్యక్షుడు కుమ్రం నానేశ్వర్, జైనూర్ మార్కెట్ కమిటి డైరెక్టర్ శంకర్, కోఆప్షన్ సభ్యుడు సలీం, తదితరులు పాల్గొన్నారు.



## నేడు లబ్దిదారులకు చెక్కులు అందజేత

నేరడిగొండ, ప్రభాతవార్త

మండలంలోని కొంత మంది లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్స్ వచ్చినట్లు ఎంపీపీ రాథోడ్ సజన్ తెలిపారు. ఈనెల 8న ఉదయం 9గంటలకు బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు ఆదిలాబాద్‌లోని తన నివాసంలో చెక్కులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. దోకుర్ సరోజ వేణుగోపాల్ (కుమారి), షేక్ హన్ను తండ్రి బషు (ఖనేరడిగొండ), రాథోడ్ మల్లుక బాయ్ (బోరుగాం), పెందూర్ జంగుబాయ మాధవరావు (తర్ణం), అత్రం దాదిరావు మాస్టర్ విష్ణు (కొరిటికల్), రాథోడ్ మీనాక్షి చందర్‌సింగ్ (కోర్టికల్), కొత్తపల్లి రవితేజ రాజేశ్వర్ (కుమారి), జుగ్నక్ దేవుడా దేవన్న (వాగ్ధారి), లిస్టులో ఉన్న ప్రతి ఒక్క లబ్దిదారులు చెక్కులు తీసుకెళ్లాలని కోరారు.



## ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు

సిరికొండ, ప్రభాతవార్త

మండల కేంద్రంలో శుక్రవారం బోథ్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ వన్నెల అశోక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని భరోసా వ్యక్తం చేశారు. కేవలం తన కుటుంబం మాత్రమే బాగుపడాలనే స్వార్థం ఉన్న ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావును గద్దె దింపేది తామేనని ఆయన దీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మ రుణం తీర్చుకోవాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు, పేద ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో సిరికొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ ఇమామ్, నాయకులు కంచం లక్ష్మణ్, శ్రీనివాస్, మల్లేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్పి వైస్ చైర్మన్‌ను కలిసిన విశ్వక్ సినిమా డైరెక్టర్

కాగజ్‌నగర్,ప్రభాతవార్త

సిర్పూర్ (టి) మండలంలోని చీలపల్లి గ్రామానికి చెందిన విశ్వక్ సినిమా డైరెక్టర్ ముల్కల వేణు శుక్రవారం ఎమ్మెల్యే నివాసంలో జడ్పి వైస్ చైర్మన్ కోనేరుకృష్ణారావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముల్కల వేణును జడ్పివైస్ చైర్మన్ శాలువాతో సన్మానించి మిఠాయిలు తినిపించారు. అనంతరం ఎమ్మెల్యే అన్నదాన సత్రంలో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సతీమణి కోనేరు రమాదేవిని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రశ్నించే గొంతును నొక్కేస్తారా..?

**☆ దళితులకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం.. ☆ దళితద్రోహి, స్థానిక మంత్రి వెంటనే రాజీనామా చేయాలి**
**☆ మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త

ప్రశ్నించే గొంతు నొక్కేస్తారా.. అమాయకులపై అక్రమంగా కేసులు బనాయించడం ఎంతవరకు సమంజసం అంటూ మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. దళితులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ తరపున పోరాడుతామని బాధితులకు హామీనిచ్చారు. శుక్రవారం రోజున దళితబంధు అక్రమాలపై స్థానిక మంత్రి నర్సాపూర్ జి మండలంలో జరిగిన ఒక కార్యక్రమంలో దళితులపై పరుష పదజాలం ఉపయోగించిన నేపథ్యంలో ఆయన తన నివాసంలో దళితదండోరా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. దళితులపై పరుష పదజాలం ఉపయోగించిన స్థానిక మంత్రి వెంటనే దళితులకు క్షమాపణ చెప్పాలని, అర్హులైన ప్రతీ ఒక్కరికి దళితబంధు అందజేయాలని కాంగ్రెస్ పక్షాన డిమాండ్ చేశారు.

నర్సాపూర్ జిల్లా మండలంలో జరిగిన ఒక కార్యక్రమంలో హాజరైన స్తానిక మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి దళితులపై పరుష పదజాలం ఉపయోగించడం ఎంత వరకు సమంజసమని మహేశ్వర్‌రెడ్డి ప్రశ్నించారు. దళితబంధు నాకు ఎందుకు ఇవ్వరని ఒక దళితమహిళ నిలదీస్తే అక్రమంగా కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమని స్థానిక మంత్రిపై మండిపడ్డారు.



దీక్షను విరమింపచేస్తున్న కాంగ్రెస్ నాయకులు

తన సొంత గ్రామంలో దళితులు అందరికి దళితబంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సోన్ మండలంలో 120 మంది కుటుంబాలు ఉండగా కేవలం ఆరుగురికి మాత్రమే ఏ పద్దతిలో దళితబంధును ఇచ్చారో సమాధానం చెప్పాలని మంత్రిని ప్రశ్నించారు. నిర్మల్ పట్టణంలో దాదాపు 6000 కుటుంబాల దళితులు ఉన్నారని, వారందరికీ దళితబంధు ఎందుకు ఇవ్వడం లేదని ఆయన మండిపడ్డారు. అక్రమ కేసులకు భయపడేది లేదని, దళితులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం పోరాడుతుందని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

**మంత్రిపై అట్రాసిటి కేసు నమోదు చేయాలి...**

రాష్ట్ర మంత్రిగా ఉన్న స్తానిక మంత్రి సోయిలేకుండా దళితులను పరుష పదజాలంతో మాట్లాడడమే కాకుండా మాఇష్టం ఉన్నవారికి దళితబంధును ఇస్తామని చెప్పడం సరికాదని మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి మండిపడ్డారు. దళితద్రోహి, స్థానిక మంత్రిపై అట్రాసిటి కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

**కార్యకర్తలా వ్యవహరిస్తున్న పోలీసులు...**

దళితుల న్యాయం కొరకు శాంతియుతంగా పోరాటం చేయాలన్న ఉద్దేశంతో దళితదండోరా కార్యక్రమాన్ని ఏర్పాటుచేస్తే పోలీసులు ఎటువంటి కారణం లేకుండానే జిల్లాలో ఎక్కడికక్కడే కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను అరెస్ట్ చేయడం ఏంటని, పోలీసులు అంటే ప్రభుత్వ ఉద్యోగులని, తెరాసా కార్యకర్తలు కారని మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఎన్ని అడ్డంకులు సృష్టించిన , ఎన్ని అక్రమ కేసులు బనాయించినా కాంగ్రెస్ కార్యకర్తలు భయపడరి ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఎన్ని అడ్డంకులు సృష్టించిన దళితదండోరా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నిరాహారదీక్ష చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డికి కాంగ్రెస్ కార్యకర్తలు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపచేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తక్కల రమణరెడ్డి, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డికింది ముత్యంరెడ్డి, చిన్ను, మార గంగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, దళితులు తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా నూతన పెన్షన్ డబ్బుల పంపిణీ

ముథోల్,ప్రభాతవార్త



ముథోల్ మండలంలోని మచ్కల్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పథకం కింద అందిస్తున్న నూతన పెన్షన్ కార్డు లబ్దిదారులకు శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ అశ్విని మైసాజి కరెండేకర్, ఎంపీటిసి సభ్యుడు ఆత్మస్వరూప్ లబ్దిదారులకు పెన్షన్ డబ్బులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అప్పరి కరీం, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బుద్దుడు బోధనలు అనుసరణీయం

**- బీఎస్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ప్రభాకర్ గడపాలే**

ముథోల్,ప్రభాతవార్త



ప్రపంచానికి శాంతి అహింసాయుత మార్గం చూపిన బుద్ధుడు బోధనలు అనుసరణియమని భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు ప్రభాకర్ గడపాలే అన్నారు. శుక్రవారం తానూర్ మండలంలోని బొంద్రట్ బీఎస్ఐ ఆధ్వర్యంలో వర్షావాస్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. వర్షావాస్‌లో ధమ్మచక్రం పరివర్తన దినోత్సవ విశేషాలు అనే అంశంపై ఉపాసకులను ఉద్దేశించి మాట్లాడుతూ గౌతమ బుద్ధుడు, రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని ప్రశాంతత పొందవచ్చని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీఎస్‌బి సంస్కార్ విభాగ ఉపాధ్యాక్షుడు వాగ్మరే నారాయణ, సంరక్ష విభాగ ఇంచార్జి కెర్బా వాగ్మరే, జిల్లా కమిటి సభ్యులు కలెవర్ శంకర్, పండిత వాగ్మరే, కుభీర్ మండల అధ్యక్షుడు రాహుల్ ఎడకే, ముథోల్ అధ్యక్షుడు గంగాదర్ శృంగారే, రామచందర్ జంగ్మే, భైంసా పట్టణ కార్యదర్శి పాండురంగ జాదవ్, ఉపాసకులు అశోక్, విశ్వంబర్, మహిళా ఉపాధ్యాక్షురాలు రతన్‌బాయి కాంబ్లీ, ఉపాసకులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-I ప్రశ్నాపత్రాల స్ట్రాంగ్ రూమ్ పరిశీలన

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త



ఈనెల 16వ తేదిన నిర్వహించే గ్రూప్-1 పరీక్షకు నిర్మల్ పట్టణంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన ప్రశ్నాపత్రాల స్ట్రాంగ్‌రూమ్‌లను అదనపు కలెక్టర్లు రాంబాబు, హేమంత్‌లు కలిసి సంయుక్తంగా పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్‌లో ఏర్పాటుచేసిన సదుపాయాలను పరిశీలించఇ తగు సూచనలు చేశారు.



ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

## ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

ముథోల్,ప్రభాతవార్త

ముథోల్ మండలంలోని చించాల గ్రామానికి చెందిన టీఆర్ఎస్ గ్రామ నాయకులు సీనియర్ నాయకులు మాజీ పీఏసీఎస్ సురేందర్ రెడ్డి ఆధ్వరనంయలో ముథోల్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామ అభివృద్దిపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల టీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు కన్నోల్ల రవికుమార్, గ్రామ పంచాయతీ కో ఆప్షన్ సభ్యుడు శివాజీ, వార్డు సభ్యులు హనుమాండ్లు, ఎస్ఎంసి చైర్మన్ శంకర్, కార్యకర్తలు వడ్ల రాజ్యం, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# నిర్మల్ వార్త

## పోడు భూములపై సమీక్ష

నిర్మల్, ప్రభాతవార్త



పోడు భూములపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రాంబాబు సంబంధిత అధికారులతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆర్‌వోఎఫ్ఆర్ క్లేయిమ్స్ ప్రభుత్వం పోడు భూముల మీద ఆర్‌వోఎఫ్ఆర్ పట్టాలు జారీ చేసేందుకు జిల్లాలలోని ప్రతీ మండలంలో, గ్రామపంచాయతీ పరిధిలో అటవీ భూములను కొలిచేందుకు అటవీ అధికారులకు, పంచాయతీ అధికారులకు మండల తహసిల్దార్లకు ప్రత్యేకంగా పట్టాలు జారీ చేయడానికి, అప్లికేషన్ తయారు చేయడం జరిగిందని, దానిని వాడే విధానాన్ని సంబంధిత అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అటవీ అధికారులు, పంచాయతీరాజ్ అధికారులు, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్

నిర్మల్, ప్రభాతవార్త :

ఏఐసిసి కార్యక్రమాల అమలు కమిటి చైర్మెన్, మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి శుక్రవారం తలపెట్టిన దళిత దండోరా కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకుని దిలావర్‌పూర్ మండల పోలీసులు కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్ట్ చేశారు. కాంగ్రెస్ మండల అద్యక్షుడు దొడ్డికింది ముత్యంరెడ్డి మాట్లాడుతూ.. శాంతియుతంగా తలపెట్టిన కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకోవడం సరికాదని అన్నారు. దళితులకు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో జడ్పిటిసి తక్కల రమణరెడ్డి, దిలావర్‌పూర్ గ్రామ సర్పంచ్ జంగం వీరేష్‌కుమార్, మంద మల్లేష్, రవినాయక్ తదితరులు ఉన్నారు.

## సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

లోకేశ్వరం, ప్రభాతవార్త :

లోకేశ్వరం మండలంలోని ధర్మోరా గ్రామంలో శుక్రవారం రోజు మండల ఉపాధ్యక్షుడు మామిడి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో బి.ఆర్.ఎస్. నాయకులు, కార్యకర్తలు, పింఛన్‌దారులు కలిసి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మామిడి నారాయణరెడ్డి మాట్లాడుతూ.. కొత్తగా మంజూరైన పింఛన్‌దారులకు వెంటనే డబ్బులు అందజేయడం శుభపరిణామమని కొనియాడారు. అదేవిధంగా సచివాలయానికి రాజ్యాంగా నిర్మాత అంబేద్కర్ పేరును నామకరణం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎస్టీలకు పది శాతలం రిజర్వేషన్ కల్పించాలని అసెంబ్లీ తీర్మాణం చేయడం చాలా గొప్ప నిర్ణయమని వారి సేవలు దేశానికి అవసరమని అదేవిధంగా విజయదశమి రోజున తెలంగాణ రాష్ట్ర సమితి పేరును భారత రాష్ట్ర సమితిగా పార్టీగా ఆవిర్భవించడం గొప్ప శుభపరిణామం అని అదేవిధంగా కేసీఆర్ దేశ్ క నేతగా ఎదగాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బాణసంచాలు కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు గ్రామ భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు చిన్నోళ్లబోయారెడ్డి, వట్టోలి మాజీ సర్పంచ్ రాజేశ్వర్, బి.ఆర్.ఎస్ నాయకులు మేకల సాయెందర్, ఆంజనేయులు, అనిల్, ప్రకాష్, అజీభ పటేల్, భూమన్న, కిరణ్, మల్లేష్, అక్బర్, మోహన్, శ్రీనివాస్‌గౌడ్, రవి, తదితరులు పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

# గ్రూప్-1 పరీక్ష నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత మొట్టమొదటి సారిగా జరుగుతునన టిఎస్‌పిఎస్‌సి గ్రూప్-1 పరీక్ష నిర్వహణ సంబంధిత శాఖల సమన్వయంతో పకడ్బందీగా చేపట్టాలని జిల్లా అధనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో గ్రూప్-1 పరీక్ష నిర్వహణపై సంబంధిత శాఖల అదికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధనపు కలెక్టర్ మాట్లాడుతూ... ఈ నెల 16వ తేదీన జరగనున్న పరీక్ష నిర్వహణ కొరకు జిల్లాలో 27 కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు పరీక్ష కేంద్రాల వారీగా పర్యవేక్షక అధికారులు, సిబ్బందిని నియమించడం జరిగిందని, జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో స్ట్రాంగ్ రూం ఏర్పాటు చేయడం జరిగిందని, 9 వేల 252 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేసి 144 సెక్షన్ అమలు చేయాలని, విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, పరీక్షా కేంద్రాలలో పారిశుద్ధ్యం, త్రాగునీటి సరఫరాపై మున్సిపల్ శాఖ అధికారులు దృష్టి సారించాలని తెలిపారు. జిల్లా విద్య, ఇంటర్మీడియట్ శాఖల అధికారులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పరీక్ష సంబంధిత సామాగ్రి పంపిణీ, రిసెప్షన్ సెంటర్ పనులు చూడాలని, పరీక్షా కేంద్రాల వివరాలపై జిల్లా పౌరసంబంధశాఖ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. అభ్యర్థుల సౌకర్యార్థం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో కంట్రోల్ రూమ్ నెం. 08736-250501 ను ఆర్.టి.సి ప్రయాణ ప్రాంగణంలో హెల్ప్ డెస్క్ కేంద్రం ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పర్యవేక్షక అధికారులు పరీక్ష రోజుకు 3 రోజుల ముందు నుండి పరీక్షా కేంద్రాలను సందర్శించాలని, 16వ తేదీ ఉదయం 6 గంటలకు స్ట్రాంగ్ రూమ్ నుండి పరీక్ష సంబంధిత సామాగ్రిని తీసుకొని ఆయా పరీక్ష కేంద్రాలకు నియమించిన ముఖ్య పర్యవేక్షక అధికారులకు అందించాలని, పరీక్ష ముగిసిన తరువాత తిరిగి సేకరించి స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి వేణు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్‌ను ఇతర రాష్ట్రాల నాయకులు స్వాగతిస్తున్నారు

**- సీఎం కేసీఆర్‌తోనే దేశాభివృద్ధి సాధ్యం**

**- రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త

బీఆర్ఎస్‌ను ఇతర రాష్ట్రాల ముఖ్య నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతిస్తున్నారని, ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే దేశాభివృద్ధి సాధ్యం అవుతుందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రోజున మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సమక్షంలో నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి మండలంలోని పలువురు కాంగ్రెస్ నాయకులు తెరాసాలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వారికి గులాభి కండువా కప్పి టీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధిని సంక్షేమ పథకాలను పక్క రాష్ట్రాల్లో అమలు చేయాలని అక్కడి ప్రజలు కోరుకుంటున్నారని, బీఆర్ఎస్ జాతీయ పార్టీ ప్రకటనతో ఆయా రాష్ట్రాల ముఖ్య నేతలు, ప్రజలు పెద్ద ఎత్తున సీఎం కేసీఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కి ఉన్న దేశవ్యాప్త ప్రజాదరణ, ఆయన చేస్తున్న అభివృద్ధిని చూసి బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు టీఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రోజు రోజుకు బలహీనపడుతుందని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు కంపెనీలకు దారాదత్తం చేస్తుందని, అదానీ, అంబానీలు కంపెనీలకు కోట్ల రూపాయల రుణమాఫీ చేస్తూ బడా బాబులకు కొమ్ముకాస్తుందని చెప్పారు. బడుగు, బలహీనవర్గాల కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తుంటే కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు చిల్లిగవ్వ కూడా ఇవ్వడం లేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మునుగోడు ఉప ఎన్నికలలో టీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని ప్రకటించారని, మునుగోడులో గులాభి జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా ప్రకటించి జాతీయ రాజకీయాల్లోకి అడుగుపెడుతున్న సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. నర్సాపూర్ మండలానికి చెందిన గంగాధర్, సుబ్బయ్య, సాజిద్‌ఖాన్, రోడ్డ ప్రవీణ్, రొడ్డ రాజేంధర్, బి.సురేష్‌తోపాటు 150 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు టీఆర్ఎస్‌లో చేరారు.



# గిరిజన బంద్‌లో ఎరుకలకు మొదటి ప్రాధాన్యత నివ్వాలి

**- తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షుడు కెమసారం తిరుపతి**

బెల్లంపల్లి, ప్రభాతవార్త :




రాష్ట్ర ప్రభుత్వం గిరుజనులకు ప్రకటించిన గిరిజన బందు పథకం అమలులో అభివృద్ధిలో వెనుకబడ్డ ఎరుకల కులానికి మొదటి ప్రాధాన్యత నివ్వాలని తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు కెమసారం తిరుపతి కోరారు. శుక్రవారం బెల్లంపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో 8 లక్షల ఎరుకల ప్రజలు ఉన్నారని వీరు అభివృద్ధికి ఆమడ దూరంలో కొట్టుమిట్టాడుతున్న ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎరుకల మహిళా గ్రూపులకు వడ్డీలేని 10 లక్షల రూపాయల రుణాన్ని అందజేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ ఎరుకల ప్రజా సమితి జిల్లా అధ్యక్షులు ఉండ్రాల ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి జగన్నాథుల మహేష్, మహిళా జిల్లా అధ్యక్షురాలు దుగ్యాల సాలక్క, నియోజకవర్గ అధ్యక్షుడు ఉండాడి రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షులు ఉండ్రాళ్ళ అశోక్ జగన్నాథుల అంజి శ్రీరాముల మల్లేష్ ఉండ్రాళ్ళ పోసక్క జగన్నాథుల శారద జగన్నాథుల మహేష్ బిజిలి శ్రీను, కుర్ర కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు ఏఐటీయూసి పోరాటం

బెల్లంపల్లి, ప్రభాతవార్త :



జిల్లాలోని సంఘటిత సింగరేణి కార్మికుల కుల పరిరక్షణ కొరకు ఏఐటియూసీ పోరాడుతుందని సీపీఐ బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి రేగొండ చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం బెల్లంపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. పట్టణంలో ఏఐటియూసి జిల్లా మహాసభలు ఈ నెల 9 వ తేదీన పట్టణంలోని పద్మశాలి భవన్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహాసభలకు జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో సంఘటిత కార్మికులు తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ సెంట్రల్ కమిటీ ఉపాధ్యక్షుడు మిట్టపల్లి వెంకటస్వామి బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్ అసిస్టెంట్ సెక్రటరీ దాసరి తిరుపతి గౌడ్ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి శంకర్, కార్యదర్శి జాడిపోశం నాయకులు దాసరి శ్రీధర్, రంగ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల వార్త





# 10 లోగా జాతీయ పంచాయితీ అవార్డు కొరకు సమాచారం అందించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త :

ఈ నెల 10వ తేదీలోగా జాతీయ పంచాయితీ అవార్డు కొరకు అర్హత గల గ్రామ పంచాయితీల వివరాలతో పూర్తిస్థాయి నివేధిక జిల్లా కలెక్టర్ కు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ భవన సముదాయంలో గల జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్ నుండి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గూగుల్ మీట్ ద్వారా జిల్లాలోని 14 శాఖల అధికారులు, డివిజనల్ పంచాయితీ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయితీ అధికారులు, ఈ పంచాయితీ ఆపరేటర్స్‌తో జాతీయ పంచాయితీ అవార్డులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో జాతీయ పంచాయితీ అవార్డుల కొరకు ప్రతిపాధనలు పంపించవలసియుండగా జిల్లా నుండి గ్రామపంచాయితీలకు సంబంధించి ప్రతిపాధనలు పంపించవలసి ఉంటుందని, ఈ మేరకు సంబంధిత అధికారులు అన్ని రంగాలలో పూర్తి స్థాయిలో పరిశీలించి ఉత్తమ గ్రామ పంచాయితీల వివరాలతో నివేధిక అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ అధికారి నారాయణ రావు పాల్గొన్నారు.

# ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేత

జన్నారం, ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ సమస్యలను పరిష్కరించడంలో విఫలం చెందాయని మా ఆదివాసీల సమస్యలపై దృష్టి సారించి తమ సమస్యలను పరిష్కరించాలని ఆదివాసీలు, తుడుందెబ్బ సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేశారు. చట్టబద్ధత లేని లంబాడాలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని, ఆదివాసీలు సాగు చేస్తున్న పోడు భూములకు వెంటనే హక్కు పాత్రలను ఇవ్వాలని, పేసా 1/70 పట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని, జిఓ ఎం.ఎస్ నెం.3 ను యదావిధిగా అమలు చేయాలని, నాన్ ఏజెన్సీ గ్రామాలను ఎజెన్సీ గ్రామాలుగా గుర్తించాలని వినతి పత్రం సమర్పించాలరు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ మండల అధ్యక్షులు ఆర్ఎస్ కాళి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. వసంత్, నాయకులు మండాడి జంగు పటేల్, ఆత్రం రాంషా, మడావి నాగార్జున్, ఆత్రం బొజ్జు పటేల్, తుమ్రం బోజ్జు, ఆత్రం కీర్తన్ రావు, దుర్వ యశ్వంత్ రావు, మర్సుకోల సుశీల తదితరులు పాల్గొన్నారు.



# కుమ్రం భీం వర్ధంతి కార్యక్రమానికి పూర్తిస్థాయి ఏర్పాట్లు

**- సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి వరణ్‌రెడ్డి**

కెరమెరి,ప్రభాతవార్త

ఆదివాసిల ఆరాధ్య దైవం కుమ్రం భీం 82వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి వరణ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లాలోని కెరమెరి మండలం జోడేఘాట్‌లో కుమ్రం భీం 82వ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా పరిషత్ చైర్మన్ పర్సన్ కోవలక్ష్మి, అధికారులు,ఉత్సవ కమిటి సభ్యులతో కలిసి హెలిఫ్యాడ్ వర్ధంతి దర్బార్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ కుమ్రం భీం వర్ధంతిని ఘనంగా నిర్వహించేలా పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈనెల 9వ తేది ఆదివారం వర్ధంతికి రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారక రామారావు రానున్న నేపథ్యంలో అన్న ఏర్పాట్లు పగడ్బందీగా చేపట్టాలని అన్నారు. వర్ధంతి ఉత్సవాన్ని అందరి సహకారంతో ఘనంగా నిర్వహిస్తామని, జోడేఘాట్‌లో శాశ్వత సభ వేదిక నిర్మాణానికి



చర్యలు చేపట్టడం జరిగిందని నిర్వహిస్తామని, జోడేఘాడ్‌లో శాశ్వత సభ వేదిక నిర్మాణానికి చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. వేడుకకు వచ్చే ప్రజలకు భోజనం, త్రాగునీరు అందించుటతో ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అదేశించారు. హట్టి నుండి జోడేఘాట్ వరకు అవసరమైన బస్‌లను నడపాలని ఆర్‌టిసి అధికారులకు సూచించారు. సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ద్వారా గిరిజనకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై శాఖల ద్వారా గిరిజనులకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై శాఖల ద్వారా స్టాళ్లను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఆదివాసిల సమస్యల దరఖాస్తులను నమోదు చేసుకునేనేందుకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేస్తామని అన్నారు. దర్బార్‌లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా గట్టి బందోబస్తు చేపట్టాలని పోలీసులను ఆదేశించారు. వర్ధంతి వేడుకల్లో పాల్గొనేందుకు తెలంగాణ , ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు చత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్ రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు రానివ్వకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో ఏపిఓ కనక భీంరావు, డిప్యూటి డైరెక్టర్ దిలిప్, ఈఈ రాథోడ్ భీంరావు, డీఎస్పి శ్రీనివాస్, ఓఎస్‌డి కృష్ణయ్య, అదనపు వైద్య ఆరోగ్యవాఖ అధికారి మనోహర్, రెవెన్యూ, పోలీస్‌శాఖల అధికారులు, ఉత్సవ కమిటి చైర్మన్ మోహన్‌రావు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే కోనప్ప జన్మదిన వేడుకలు







కాగజ్‌నగర్,ప్రభాతవార్త

పట్టణంలోని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప నిత్యాన్నదా సత్రంలో శుక్రవారం ఎమ్మెల్యే కోనేరు కోనప్ప జన్మదిన వేడుకలను ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సతీమణి రమాదేవి కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మిఠాయిలు పంచారు. అదే విధంగా కాగజ్‌నగర్ ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో ప్రజా ప్రతినిధులు రోగులకు పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ రాచకొండ గిరీష్, కౌన్సిలర్ జైచందర్, కోనేరు యువసేనా నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

పెంచికల్‌పేట్, ప్రభాతవార్త

పెంచికల్‌పేట్ మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా వద్ద ఎమ్మెల్యే కోనేరు కోనప్ప జన్మదినం సందర్భంగా మండల నాయకులు, తెరాస పార్టీ మండల అద్యక్షుడు చౌదరి తిరుపతి ఆద్వర్యంలో కేక్‌కట్ చేసి పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అని భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు సేవ చేయాలని ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రాజన్న, కోఆప్షన్ మెంబర్ సయ్యద్ సాజీద్, సర్పంచ్‌లు సంజీవ్, రాజన్న, జాగృతి అధ్యక్షుడు నగునూరి శ్రీనివాస్, టీఆర్ఎస్ నాయకులు ఖైరత్, పూదరి వెంకన్న, సముద్రాల రాజన్న,చౌదరి బండు, బండి వెంకటాచలం, రామన్న, తదితరులు పాల్గొన్నారు.

చింతలమానేపల్లి,ప్రభాతవార్త

మండల కేంద్రంతో పాటు రవీంద్రనగర్ గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్యే కోనేరు కోనప్ప జన్మదిన సందర్భంగా మండల ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఎంపీపీ డుబ్బుల నానయ్య, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు డుబ్బుల వెంకయ్య, ఎంపీటిసి ధన్‌రాజ్, ఆయా గ్రామాల నాయకులు సుధాకర్, మహేష్, మాధవ్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

కౌటాల,ప్రభాతవార్త

సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పీహెచ్‌సిలోని రోగులకు బ్రెడ్, పండ్లను పంపిణి చేశారు. అనంతరం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్‌కట్ చేసి స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. కోనప్ప నిత్యం నియోజకవర్గ ప్రజల అభివృద్ధి, ప్రజల ఆకలి తీర్చే అన్నదాన అని ఎంపీపీ బసర్‌కర్ విశ్వనాథ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కౌటాల, తాటినగర్,ముత్యంపేట్ సర్పంచ్‌లు మౌనీష్, సోమయ్య, శ్రీనివాస్, ఎంపిటిసిలు మనీష్, వసంత్‌రావు, ఉప సర్పంచ్ తిరుపతి, లాంచుపటేల్, మాజీ ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు వసంత్‌రావు, యూత్ మండల అధ్యక్షుడు రవీందర్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.







## కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



### అధిష్టానం మేరకు జోడేఘాట్‌లో వర్ధంతి వేడుకలు

కెరమెరి,ప్రభాతవార్త

అధిష్టానం ఆదేశాల మేరకు కెరమెరి హట్టి వద్ద ఈనెల 9 ఆదివారం రోజున ఉదయం 8 గంటలకు హాజరై అక్కడి నుండి జోడేఘాట్‌కు బయల్దేరాలని ఎంపీపీ పెందూర్ మోతిరాం అన్నారు. అదే రోజు కొమురం సూరు వర్ధంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా తెలంగాణ పురపాలక, ఐటీ మంత్రి కేటిఆర్ హాజరుకానున్నందున ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని ఎంపీపీ కోరారు.



వినతిపత్రం అందజేస్తున్న ఆదివాసి నాయకులు

### లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి

వాంకిడి,ప్రభాతవార్త

లంబాడాలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని కోరుతూ శుక్రవారం వాంకిడి తహసీల్దార్ కార్యాలయం ముందు తుడుందెబ్బ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు విజయ్‌కుమార్ మాట్లాడుతూ వలస వచ్చిన డంబాడాలకు తహసీల్దార్ కార్యాలయాల్లో ఎస్టీ సర్టిఫికెట్లు ఇవ్వకుండా నిలిపివేయాలన్నారు. ఎస్టీ జాబితా నుండి లంబాడాలను తొలగించాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. అనంతరం డిప్యూటి తహసీల్దార్ సంతోష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

### ఆర్‌బిఎస్‌కె సిబ్బంది ఆర్థిక సహాయం

ఆసిఫాబాద్,ప్రభాతవార్త

అనారోగ్యంతో మృతిచెందిన హోమియో వైద్యుడి కుటుంబానికి ఆర్‌బిఎస్‌కె సిబ్బంది ఆర్థిక సహాయం అందించారు. శుక్రవారం హోమియో వైద్యుడు అనంతకృష్ణ నివాసానికి ఆర్‌బిఎస్‌కె వైద్యులు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం జిల్లా ఆర్‌బిఎస్‌కె సిబ్బంది రూ. 55వేలు, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆర్‌బిఎస్‌కె వైద్యులు రూ. 85,600 రూపాయలతో కలిపి మొత్తం రూ. 1లక్ష40వేల600లను అందజేసినట్లు ఆర్‌బిఎస్‌కె వైద్యుడు నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యులు రాకేష్, కౌటిల్య,శ్రీకాంత్, సౌజన్య, శిల్ప,సాగర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందిస్తున్న ఆర్‌బిఎస్‌కె వైద్యులు

# టీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం ఎన్నో రాష్ట్రాలకు మోడల్ స్టేట్‌గా నిలిచింది

- సిఎం కేసీఆర్ నాయకత్వంలో ఊహించని విధంగా సంక్షేమ పథకాలు
- టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్‌గా మారటంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.
- విజన్ ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్
- నాడు విమర్శలు చేసిన వారికి రాష్ట్రం సాధించి చెంపచెల్లుమనిపించారు.
- బిజెపి ప్రభుత్వ సంస్థలు అమ్మబోతుంది
- విద్యుత్ రంగ సంస్థలను ప్రైవేటీకరణకు కేంద్రం యత్నిస్తోంది.
- దేశాన్ని విచ్ఛిన్నం చేయటమే లక్ష్యంగా బిజెపి వ్యవహరిస్తోంది
- ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా బిఆర్ఎస్ అవిష్కృతం అయ్యింది.
- రైతు బంధు ,దళిత బంధు కేంద్రం ఎందుకు అమలు చేయట్లేదు
- రాష్ట్ర పథకాలు దేశ ప్రజలకు అందించాలన్నదే ముఖ్యమంత్రి కెసిఆర్ లక్ష్యం
- తెలంగాణ రాష్ట్రమే దేశానికి రోల్ మోడల్
- మోడీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో అభివృద్ధి శూన్యం



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీతో దేశంలో నవశఖానికి నాంది పలికినట్లయిందని రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి,మైనారిటీ సంక్షేమ శాఖమంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు.తద్వారా దేశానికి సరికొత్త ఎజెండానందించి దిశా నిర్దేశం చెయ్యొచ్చు అన్నారు.నవశఖానికి నాంది పలకటానికి బిఆర్ఎస్ ఏర్పాటైందన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడారు.ఇప్పటి వరకు దేశాన్ని పరిపాలించిన పార్టీలు అభివృద్ధిలో విఫలం అయ్యాయని విమర్శించారు.తెలంగాణ రాష్ట్రం టిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు.దేశానికే తెలంగాణ రాష్ట్రం మోడల్‌గా నిలిచిందన్నారు.సిఎం కెసిఆర్ ఎవరికి అంతుపట్టని విధంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని చెప్పారు.గొప్ప విజన్ ఉన్న నాయకుడు కెసిఆర్ అని,నాడు విమర్శలు చేసిన వారికి రాష్ట్రం సాధించి చెంపచెల్లుమనేలా చేశారని అన్నారు.దేశంలో అనిశ్చితి నెలకొందని,ఇలాంటి పరిస్థితి నుంచి అధిగమించడానికి జాతీయ స్థాయిలో ముందుకు వెళ్తున్నారని చెప్పారు.తెలంగాణలో అమలు చేస్తున్న పథకాలు దేశ వ్యాప్తంగా అమలు కావాల్సిన అవసరం ఉందని ఇతర రాష్ట్రాల ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు.సిఎం కెసిఆర్ తీసుకున్న నిర్ణయం జాతీయ స్థాయిలో సంచలన ఫలితాలు సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్‌గా మారటంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. దేశాన్ని విచ్చిన్నం చేయటమే లక్ష్యంగా బిజెపి వ్యవహరిస్తోందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మబోతుందన్నారు. విధ్యుత్ రంగ సంస్థలను ప్రయివేటీకరణకు యత్నిస్తోందని ఆరోపించారు. ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా బిఆర్ఎస్ ఆవిష్కృతం అయ్యిందని అన్నారు. రైతు బంధు, దళితబంధు కేంద్రం ఎందుకు అమలు చేయట్లేదని ప్రశ్నించారు. ఈ విలేకరుల సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, డిసిఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్, ధర్మపురి ఎంపిపి చిట్టిబాబు పాల్గొన్నారు.

# పోడు వ్యవసాయ భూములపై పారదర్శక సర్వే నిర్వహించాలి





మొదటి పేజీ తరువాయి

సర్వే నిర్వహణ సమయంలో సంబంధిత అధికారులు తప్పనిసరిగా తమ వెంట చెక్ లిస్ట్ తీసుకు వెళ్లాలని సూచించారు. నమూనా ఫారంలో పూర్తి స్థాయి వివరాలను నింపాలని అన్నారు. ఆర్ఓఎఫ్ఆర్ యాప్‌లో సర్వేకు సంబంధించిన వివరాలు నమోదు చేయాలని, పోడు వ్యవసాయ భూముల సర్వే క్షేత్ర స్థాయిలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా నిర్వహించాలని, వివాదాలకు తావివ్వకుండా పారదర్శకంగా సర్వే నిర్వహించాలని, అర్హత, అనర్హత అంశాలను సర్వేలో వెల్లడించకూడదని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఈడిఎం కవిత, తహాశీల్దార్లు, ఎంపిడిఓలు, అటవీ, రెవెన్యూ అధికారులున్నారు.

# మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విధులు నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిసిటిఎన్ఎస్ నూతనంగా లాంచ్ చేసిన 2.0 అత్యాధినిక టెక్నాలజీతో తయారు చేయడం జరిగిందని, సిసిటిఎన్ఎస్ నూతన వర్షన్ 2.0తో అధికారులు సిబ్బంది పని భారం లేకుండా ఉత్సాహంగా విధులు నిర్వహించుకోవచ్చని తెలిపారు. సిసిటిఎన్ఎస్ 1.0తో పోలిస్తే సిసిటిఎన్ఎస్ నూతన వర్షన్ 2.0 వాడటం మనదే చాలా ఈజీగా ఉంటుందని దీనిని స్టేషన్లో ఉన్న ప్రతి ఒక్కరు నేర్చుకోవాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో నమోదయిన అన్ని కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్(ది క్రైమ్ ఆండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ ఆండ్ సిస్టమ్)లో అప్లోడ్ చేసి పెండింగ్ కేసులను పూర్తి చేయాలని సూచించారు.ప్రస్తుతం పోలీసు శాఖలో సాంకేతిక వ్యవస్థ కీలక భాగంగా ఉందని,ఎప్పటికప్పుడు వివరాలు ఆన్లైన్‌లో సరైన విధంగా నమోదు చేస్తూ మరింత పటిష్టమైన వ్యవస్థ





రూపొందించడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలి.వృత్తి నైపుణ్యంలో రోజువారీ పురోగతి సాధించాలని అన్నారు. హెచ్ఆర్ఎంఎస్, సిసిటిఎన్ఎస్ ఒకే ప్లాట్ఫామ్ మీదికి రావడం జరుగుతుందన్నారు.ప్రతి ఒక్కరికి విధి నిర్వహణ గురించి రోల్ క్వీరిటి తెలిసి ఉండాలన్నారు.వర్టికల్ వారిగా విధులు నిర్వహించే అధికారులు సిబ్బంది వారు చేసే విధులు సిసిటిఎన్ఎస్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు.జిల్లాలో ఉన్న పోలీస్ అధికారులకు,స్టేషన్ రైటర్లకు, టెక్ టీం రైటర్లకు,విడతల వారీగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. సిసిటిఎన్ఎస్ నూతన వర్షన్ 2.0 వర్క్‌కు సంబందించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఐటీ కోర్ సిబ్బంది అందరికీ వివరించారు.ఈ సమావేశంలో డిఎస్పీలు ప్రకాష్, రవీంద్రరెడ్డి, ఎస్బీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,సిఐలు రమణమూర్తి,శ్రీను, కోటేశ్వర్, కృష్ణకుమార్, ఎస్ఐలు, డిసిఆర్బి, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ



**వేములవాడ, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో శుక్రవారం భక్తుల రద్దీ నెలకొంది. దసరా సెలవులు ముగస్తుండడంతో వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చారు. ఉదయాన్నే పుణ్య స్నానాలు ఆచరించి స్వామవారి దర్శనానికై క్యూలైన్లలో బారులు తీరారు. స్వామివారికి కోడెమొక్కుతో పాటు ఇతర ప్రత్యేక పూజలు చేశారు.

# ఉత్పత్తి, ఉత్పాదకతల లక్ష్యాలకు సంబంధించిన చేపట్టాల్సిన ప్రణాళికలపై సమీక్ష



**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఉన్నతాధికారులు, గనుల ఏజంట్స్, మెనేజర్స్, సర్వే అధికారులతో రాబోయే వార్షిక సంవత్సరంకు సంబంధించి ఉత్పత్తి, ఉత్పాదకత, లక్ష్యాలకు సంబంధించి చేపట్టాల్సిన ప్రణాళికల గురించి సింగరేణి ఆర్జీ 1 జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో జీఎం కల్వల నారాయణ శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఆర్జీ 1కు సంబంధించి 2023-24 ఆర్థిక సంవత్సరంకు గాను మైన్ వైజ్, ఓపెన్ కాస్ట్ వైజ్ సాధించాల్సిన ఉత్పత్తి లక్ష్యాలు ముందుగానే నిర్దేశించుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటూజీఎం ఎం.రాంమోహన్, ఎజీఎం ఫైనాన్స్ రామక్రిష్ణ, 11 గ్రూప్ ఏజంట్ చిలక శ్రీనివాస్, ఓసిపి 5 ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.చంద్రశేఖర్, డిజీఎం ఏరియా వర్క్‌షాప్ మదన్ మోహన్, డిజీఎం క్వాలిటీ సలీం, ఆడిట్ అధికారి రాజం, డిజీఎం ఐఇడిఆంజనేయులు, సర్వే అధికారి పి.ప్రభాకర్, ఎస్టేట్ మెనేజర్ బాలసుబ్రహ్మణ్యం, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, ఈఈ వసంత్ కుమార్, పర్చేస్ అధికారి శ్రీనివాస్, సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి, ఎస్ఈ ఈఅండ్ఎం దాసరి శ్రీనివాస్, మెనేజర్లు నెహ్రు, అనిల్ గబాలే, రమేష్ బాబు తదితరులున్నారు.

# డిసిఆర్బి ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన మల్లయ్య

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

డిసిఆర్బి ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన మల్లయ్య శుక్రవారం జగిత్యాల జిల్లా ఎస్పీ సింధూ శర్మను కలిసి పుష్పగుచ్చం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మల్లయ్యను అభినందించారు. మల్లయ్య కరీంనగర్ టాస్క్ ఫోర్స్‌లో పనిచేసి బదిలీలో భాగంగా జిల్లా డిసిఆర్బి ఇన్స్పెక్టర్‌గా భాధ్యతలను స్వీకరించారు.

